


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్‌ను నియమించాలి

9

# నమ్మకం వమ్ము కాదు!



- తెలుగుదేశం పార్టీ బలం బలగం నేతలు, కార్యకర్తలే
- ఏకగ్రీవంగా ఎన్నుకుని బాధ్యతనిచ్చిన అందరికీ ధన్యవాదాలు
- తెలుగు జాతి ఉన్నంత వరకూ తెదేపా ఉంటుంది
- ఆరు శాసనాలపై అర్థవంతమైన చర్చలు జరిపాం
- రాబోయే 40ఏళ్లకు ప్రణాళికలూ సిద్ధం చేసుకున్నాం..
- రతనాల సీమ చేస్తానన్న మాటకు కట్టుబడి ఉన్నా..
- 2027నాటికి పోలవరం పూర్తి.. జాతికి అంకితం
- హంద్రీనీవాకూ భారీగా నిధులు వెచ్చిస్తున్నాం..
- కడప మహానాడులో ఉత్సాహం ఉరకలేసింది...
- తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు ఉద్ఘాటన
- జాతీయాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రబాబు
- ప్రమాణం చేయించిన ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య
- 30 ఏళ్లుగా అధ్యక్షులుగా కొనసాగుతున్న చంద్రన్న

2

తెదేపా జాతీయాధ్యక్షుడిగా

చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక

## మహాశక్తి! మహోన్నత వ్యక్తి!!



- ఎన్టీఆర్ అంటే మూడక్షరాలు కాదు.. చైతన్య స్ఫూర్తి
- తెలుగువారి ఆత్మ గౌరవం.. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం
- ప్రభుత్వమంటే పాలకులు కాదు సేవకులని చాటారు
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్
- సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని నినదించారు
- ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- మహానాడు 2వ రోజు ప్రసంగంలో చంద్రబాబు పునరుద్ఘాటన
- ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి
- ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని శ్రేణులకు పిలుపు

4

అరాచక పాలనపై

## సింహగర్జన యువగళం!

- నాటి అనుభవాలకు అక్షర రూపమిచ్చిన లోకేష్
- యువగళంపై పుస్తకాన్ని సీఎంకు అందజేసిన యువనేత
- పుస్తకంగా తేవడాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

7

## తిరుగులేని తెలుగుదేశం!

**సుదీర్ఘ చరిత్రను గుర్తు చేస్తూ రాజకీయ తీర్మానం - మరో 40యేళ్ల సమర్థ పాలనకు సత్సంకల్పం**

*తెలుగువారి ఆత్మగౌరవం ప్రమాదంలో పడినప్పుడు.. తెలుగు గడ్డపై ఢిల్లీ పెత్తనం విశృంఖలంగా సాగుతున్నప్పుడు.. జాతి అస్థిత్వాన్ని కాపాడటంతోపాటు మన ఔన్నత్యాన్ని చాటడానికి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రాముడు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తెలుగు గడ్డపైన సంక్షేమ శ్రేయోరాజ్యాన్ని నెలకొల్పాలని, సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లని నినదించి దాన్నే పార్టీ విధానంగా మార్చి ప్రజలకు జవాబుదారీగా ఉండే రాజకీయ వ్యవస్థకు ఆయన పురుడు పోశారు. పార్టీని స్థాపించిన వెంటనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా సుమారు 35 వేల కిలోమీటర్ల చైతన్య రథయాత్ర చేపట్టి ప్రజలతో విస్తృతంగా మమేకమయ్యారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థత పాలన ఒకవైపు.. ఢిల్లీ పెత్తనం మరోవైపు అడుగడుగునా ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న సమయంలో.. ఎన్టీఆర్ ప్రజలందరికీ ఒక ఆశాకిరణమయ్యారు. ఫలితంగా పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తిరుగులేని ప్రజాభిమానంతో ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రేసేతర ప్రభుత్వాధినేతగా ఎన్టీఆర్ కొలువు తీరారు.*

5

## చంద్రబాబే మాకు స్ఫూర్తి

- కేంద్రంనుంచి ఇతోధిక సాయం సాధిస్తున్నాం
- చంద్రబాబు దిశానిర్దేశమే అందుకు కారణం
- మహానాడులో కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని

8

## మనకు మనమే సాటి.. పోటీ!

తెదేపాను మించిన పార్టీ దేశంలోనే లేదు

ఎన్టీఆర్.. చంద్రన్న.. లోకేష్ అన్న...

సమర్థ నాయకత్వానికి నిదర్శనం.. ఆదర్శం

43 ఏళ్ల చరిత్ర సృష్టించాం..

రాజకీయ తీర్మానంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

8



*స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళి అర్పిస్తోన్న ఎన్టీఆర్ కుమార్తె, సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.*

## యోగా బాటపట్టండి

అది.. మళ్లీ మన జీవన విధానం కావాలి

యోగా ప్రాముఖ్యతను ప్రపంచమే గుర్తించింది

విశ్వవ్యాప్తం చేసిన ఘనత.. ప్రధాని మోదీదే

జూన్ 21న విశాఖ కేంద్రంగా 'మహా యోగా'

రికార్డులను తిరగరాసే రికార్డు సృష్టిద్దాం

'యోగాంధ్ర' తీర్మానంపై చంద్రబాబు పిలుపు

4

చైతన్యరథం

# నమ్మకం వమ్ముకాదు!



- తెలుగుదేశం పార్టీ బలం బలగం నేతలు, కార్యకర్తలే
- ఏకగ్రీవంగా ఎన్నుకుని బాధ్యత పెట్టిన అందరికీ ధన్యవాదాలు
- తెలుగు జాతి ఉన్నంత వరకూ తెదేపా ఉంటుంది
- ఆరు శాసనాలపై అర్థవంతమైన చర్చలు జరిపాం
- రాబోయే 40ఏళ్లకు ప్రణాళికలూ సిద్ధం చేసుకున్నాం..
- రతనాల సీమ చేస్తానన్న మాటకు కట్టుబడి ఉన్నా..
- 2027నాటికి పోలవరం పూర్తి.. జాతికి అంకితం
- హంద్రీనీవాకూ భారీగా నిధులు వెచ్చిస్తున్నాం..
- కడప మహానాడులో ఉత్సాహం ఉరకలేసింది...
- తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు ఉద్ఘాటన
- జాతీయాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రబాబు
- ప్రమాణం చేయించిన ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య
- 30 ఏళ్లుగా అధ్యక్షులుగా కొనసాగుతున్న చంద్రన్న



### తెదేపా జాతీయాధ్యక్షుడిగా
## చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక

కడప (చైతన్య రథం): తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటిసారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్లకోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది.




కడప (చైతన్య రథం): దేవుడిచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మరోసారి జాతీయాధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. “నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాపడానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రత్నాలసీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతోపాటు మిగతా ప్రాజెక్టులనూ పూర్తి చేస్తాం” అని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు..

- కడప మహానాడులో ఉత్సాహం ఉరకలేసింది, విజయవంతం చేసిన అందరికీ అభినందనలు
- 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం.
- రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాం.
- జాతీయ రహదారులకు రూ.1.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- రాష్ట్రంలో 24 వేల కిలోమీటర్లమేర గ్రామాల్లో రోడ్లు వేశాం.
- రాబోయే రోజుల్లో ఉండేది ఒకే ఇజం.. అదే టూరిజం. పర్యాటకం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు ఖాయం.
- గండికోటలో ఏడాదిలో కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తాం.
- తల్లికి వందనం ఇచ్చి ఆడబిడ్డల రుణం తీర్చుకుంటా.
- ఆగస్టు 15నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం.
- వంట గ్యాస్ డబ్బులు నాలుగు నెలలకోసారి ఖాతాల్లో జమ.
- రూ.9వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం. 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.
- కడప స్టీల్ ప్లాంట్ ద్వారా 3వేల మందికి ఉపాధి అవకాశాలు.
- ప్రపంచంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే శక్తి సామర్థ్యాలు ఒక్క తెలుగుదేశానికే ఉన్నాయి.
- మహానాడుకు ప్రకృతి సహకరించింది.
- నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజం రూపుమాపిన పార్టీ తెలుగుదేశం.
- గత ప్రభుత్వంలో ఐదేళ్లూ ఆస్తులకు రక్షణ లేదు. గంజాయి-డ్రగ్స్ రాజ్యమేలాయి.
- వైసీపీ హయాంలో ఏజెన్సీలో గంజాయి సాగు గ్రామస్థాయి పరిశ్రమగా మార్చేశారు.
- టీడీపీ హయాంలోనే శాంతిభద్రతలు నియంత్రణలో ఉంటాయి. తప్పుచేస్తే అందరూ శిక్షార్హులే.
- నేరాలను వ్యవస్థీకృతంగా మార్చేసింది వైసీపీ. గత ప్రభుత్వంలోని అధినేతే బాబాయ్‌ని చంపి ఆ నింద నాపై వేశారు.
- శాంతి భద్రతలను ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని నా పార్టీ కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా.
- తప్పు చేసిన వారినెవరినీ వదిలిపెట్టేది లేదు. వారిపట్ల చండశాసనుడిలా వ్యవహరిస్తా.
- రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.
- గంజాయి, డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తే వారి ఆస్తుల్ని జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నా.
- అలా జప్తు చేసిన ఆస్తుల్ని బాధితుల కోసం వినియోగిస్తాం.
- రాయలసీమను సుభిక్షం చేసేందుకు ప్రాజెక్టులు చేపట్టాం.
- రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా కానివ్వబోమని అందరికీ హామీ ఇస్తున్నా.
- తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్.
- ఆ తర్వాత నేను బాధ్యతలు చేపట్టాక వాటిని మరింతగా ముందుకు తీసుకెళ్లా.
- ఉద్యాన పంటలతో ఇప్పుడు అనంతపురం సంపదలో ముందంజలో ఉండటానికి కారణం టీడీపీనే.
- మైక్రో ఇరిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం.
- ఎకరానికి వాడే నీరు రెండున్నర ఎకరాలకు మైక్రో ఇరిగేషన్ ద్వారా మాత్రమే సాధ్యం.
- వెలిగొండ ప్రాజెక్టు కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయబోతున్నాం.
- 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం.
- పోలవరంనుంచి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ నీరు ఇచ్చేలా కార్యాచరణ.
- పోలవరం నుంచి కృష్ణానదికి అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు.. అక్కడినుంచి బనకచర్లకు నీటిని తరలిస్తాం.
- పోలవరం బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది.
- వంశధార నుంచి పెన్నా వరకూ నదుల్ని అనుసంధానించాలన్నదే మా లక్ష్యం.
- నదుల అనుసంధానం ద్వారా తెలుగు నేలకు జలహారతి ఇచ్చి ఈప్రాంత రుణం తీర్చుకుంటాం.
- సముద్రంలోకి వృథాగా పోయే నీళ్లను వాడుకుంటే తెలంగాణాకూ లాభమే.
- బీఆర్ఎస్ దీనిపై లేనిపోని విమర్శలు చేస్తోంది.
- గోదావరిపై తెలంగాణలో ప్రాజెక్టు కడితే మేమెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు.
- హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది, సైబరాబాద్‌ను సృష్టించిందీ తెలుగుదేశం పార్టీనే.
- ఏపీ తెలంగాణలు.. నాకు రెండూ సమానమే
- దేశంలో ఎక్కువ ఆదాయం వచ్చేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దింది కూడా టీడీపీనే.
- 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రిపగలు కష్టపడి పనిచేస్తున్నా.
- రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరిచ్చి రైతుల రుణం తీర్చుకోవడమే నా లక్ష్యం.
- విద్యుత్ ఎప్పుడొస్తుందో తెలియని స్థితినుంచి మిగులు విద్యుత్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాం.
- 2014కు 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే సంస్కరణలు తెచ్చి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాం.
- 2019లో విద్యుత్ ఒప్పందాలన్నీ రద్దు చేసి వ్యవస్థను సర్వనాశనం చేసింది వైసీపీ.
- ఉచితంగా వచ్చే కరెంటును వాడకుండా చేసి రూ.9 వేల కోట్లమేర కంపెనీలకు పరిహారం కింద కట్టారు.
- విద్యుత్ కొరత లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా ఏపీని క్లీన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రూపొందిస్తున్నాం.
- సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం.

- (మిగతా వివరాలు 3లో)

# నమ్మకం వమ్ముకాదు!

(2వ పేజీ తరువాయి)

- 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు, 10 లక్షల పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ఉద్యోగాలు సాధిస్తాం.
- కరెంటు ఛార్జీలు పెంచబోమని మరోమారు పునరుద్ఘాటిస్తున్నా.
- ప్రతీ ఇంటిపైనా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
- ఎస్సీ ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకూ సౌర విద్యుత్ ప్యానళ్లు ఉచితంగా ఇస్తాం.
- వారు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్ కూడా కొనుగోలు చేస్తాం.
- ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించాం.
- పీఎం కుసుం కింద వ్యవసాయ పంపుసెట్ వద్ద సౌర ప్యానెళ్లు పెట్టుకోవాలని సూచిస్తున్నా.
- కేంద్రం ఈ ప్రాజెక్టు కోసం రూ.75 వేల కోట్ల సబ్సీడీ ఇవ్వాలని నిర్ణయించింది.
- తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు అంతా ఇళ్లపై సోలార్ ప్యానళ్లు పెట్టుకోవాలని సూచిస్తున్నా.
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, నియోజకవర్గాలు అభివృద్ధి కావాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష.
- ఉత్తరాంధ్రను ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం.
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా ప్రయత్నాలు చేశాం.
- అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ పెడుతోంది. అక్కడ మరో ఉక్కు నగరం తయారవుతుంది.
- టీసీఎస్ వస్తే విశాఖ ఓ నాలెడ్జ్ హబ్‌గా తయారవుతుంది.
- విశాఖలో రైల్వే జోన్, ఫార్మాసిటీ, ఫార్మా జోన్ తయారవుతోంది.
- భోగాపురం విమానాశ్రయం, మెట్రోలాంటి ప్రాజెక్టులు కూడా పూర్తవుతాయి.
- రాయలసీమను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపే బాధ్యతను టీడీపీ తీసుకుంది.
- వేరే రాష్ట్రాలకు వచ్చే ప్రాజెక్టులను ఇక్కడి తీసుకోచ్చేయాలనే ఆదుర్దా మాకు లేదు. అలాంటి చెడ్డపేరు కూడా తెచ్చుకోం.
- రాయలసీమలో డిఫెన్స్ పరిశ్రమల స్థాపనకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం.
- బెంగళూరు హెచ్ఏఎల్‌ను ఏపీకి తరలించమని నేను కోరలేదు.
- ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పెట్టి రక్షణశాఖకు కావాల్సిన డ్రోన్స్ తయారు చేస్తాం.
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా, హైటెక్నాలజీ హబ్‌గా మారుతుందని హామీ ఇస్తున్నా.
- తిరుపతి, శ్రీశైలంలాంటి దివ్యక్షేత్రాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం.
- 10 రోజుల్లో కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తాం.
- రెండు దశల్లో రూ.9 వేల కోట్లతో రాయలసీమ స్టీల్ ప్లాంట్.
- 3 మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్లాంట్ నిర్మాణం చేపడతాం.
- జిందాల్ సంస్థ నిర్మించే స్టీల్ ప్లాంట్‌తో 3 వేలమందికి ఉద్యోగాలు.
- ఈ ప్లాంట్‌కు శంకుస్థాపనతోపాటు నేనే ప్రారంభోత్సవం కూడా చేస్తా.
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం.
- అమరావతి, విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం.
- వైసీపీ రాష్ట్రంలోని రోడ్లన్నిటినీ గుంతలు పెట్టిపోయింది. వాటన్నిటినీ గుంతలులేని రోడ్లుగా తీర్చిదిద్దాం.
- రాష్ట్రంలో రూ.90వేల కోట్లు రైల్వేస్‌పైనా, 1.2 లక్షల కోట్లు జాతీయ రహదారులపై వ్యయం అవుతున్నాయి.
- ప్రముఖ పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే.
- ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారీ రాష్ట్ర ప్రాజెక్టులకు నిధులు సాధించేందుకే ప్రయత్నాలు చేస్తున్నాం.
- పోలవరానికి రూ.12 వేల కోట్లు, రైల్వే జోన్ సాధించాం.
- యువగళం, ప్రజాగళం మన నినాదం.
- పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం పథకం అమలు.
- అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలను మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో వేస్తాం.
- రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాల్లో నిత్యాన్నదానం ప్రవేశపెడుతున్నాం.
- మెగాడీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేసి పాఠశాలలు తెరిచేలోగా నియామకాలు పూర్తి చేస్తాం.
- నాయీ బ్రాహ్మణులకు రూ,25 వేల గౌరవ వేతనం, పాలకమండళ్లలో సభ్యత్వం ఇచ్చాం.
- మద్యం దుకాణాల్లో 10 శాతం దుకాణాల్ని గీతకార్మిక కులాలకు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.
- ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాం.
- వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతాం.
- బియ్యం అక్రమ రవాణా లేకుండా ఎండీయూ వాహనాలు రద్దు చేశాం
- అమరావతిని ప్రజా రాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించాం.
- నా హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజలు ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తున్నాం.








## మోదీజీ.. ధన్యవాదాలు!

### బద్వేల్ -నెల్లూరు కారిడార్ ఆమోదంపై సీఎం చంద్రబాబు

### ఆ కారిడార్ రాష్ట్ర వృద్ధికి పెద్ద అడుగు అని వ్యాఖ్య

కడప (చైతన్య రథం): ఏపీలోని బద్వేల్ – నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపట్ల సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆ నడవా నిర్మాణం ఏపీ రాష్ట్రాభివృద్ధికి ప్రధాన ముందడుగుగా అభివర్ణించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'బద్వేల్–నెల్లూరు కారిడార్‌కు కేంద్రం ఆమోదం తెలపడం మన రాష్ట్ర వృద్ధిలో ఒక ప్రధాన ముందడుగు. ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడమే కాదు, మన యువతకు సాధికారత కల్పించడం కూడా. ఈ కారిడార్‌ను మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అంతకుముందు కారిడార్‌కు కేబినెట్‌లో ఆమోదం లభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. 'కేబినెట్ ఆమోదించిన 4–లేన్ బద్వేల్– నెల్లూరు కారిడార్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణానికి ప్రయోజనం చేకూరుస్తుంది.

రాష్ట్ర యువతకు అనేక అవకాశాలను సృష్టిస్తుంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో –రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున కారిడార్ అభివృద్ధికి ఆమోదం లభించినట్టు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బద్వేలులోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు దాదాపు 33.9 కిలోమీటర్లు ప్రయాణ దూరం తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం పేర్కొంది.



# మహాశక్తి! మహోన్నత వ్యక్తి!!

- ఎన్టీఆర్ అంటే మూడక్షరాలు కాదు.. చైతన్య స్ఫూర్తి
- తెలుగువారి ఆత్మ గౌరవం.. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం
- ప్రభుత్వమంటే పాలకులు కాదు సేవకులని చాటారు
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్
- సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లని నినదించారు
- ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- మహానాడు 2వ రోజు ప్రసంగంలో చంద్రబాబు పునరుద్ఘాటన
- ఎన్టీఆర్ 102 జయంతి సందర్భంగా ఘన నివాళి
- ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని శ్రేణులకు పిలుపు



కడప (చైతన్య రథం): ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని.. తెలుగువారి ఆత్మ గౌరవం, పేదవారి గుండెల్లో తీపి జ్ఞాపకమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వమంటే పాలకులు కాదు సేవకులని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కీర్తించారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని నినదించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజని, ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ ఆవిష్కరణ ఒక్క టీడీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా, మహానాడు వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

### తెలుగు తేజం, పౌరుషం, ఆత్మగౌరవం ఎన్టీఆర్

'మహానాడుకు సముద్రంలా పోటెత్తి వచ్చిన తెలుగు తమ్ముళ్లకు, చెల్లెమ్మలకు, టీడీపీ వీరాభిమానులకు అందరికీ నమస్కారం. మహానాడు తొలి రోజు పలు కీలక అంశాలపై చర్చించుకున్నాం. నిన్నటి మహానాడు చర్చలు ఎంతో అర్థవంతంగా, పార్టీని మరింత బలోపేతం చేసేలా... రాష్ట్ర ప్రజలకు మేలు చేసేలా సాగాయి. ఈరోజు మన పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు తేజం, తెలుగు ప్రజల ఆత్మగౌరవ శిఖరం, తెలుగు పౌరుషం, సినీ-రాజకీయ సార్వభౌముడు... నందమూరి తారక రామారావు జయంతి. మహనీయులు, కారణజన్ములు ఎన్టీఆర్‌కు మహానాడు వేదికగా ఘన నివాళి అర్పిద్దాం. సాధారణంగా ఒక వ్యక్తినిగాని, ఒక సినిమా హీరోను గాని, ఒక రాజకీయ నాయకుడినిగాని కొంతమంది వ్యక్తులు, కొన్ని సమూహాలు, కొన్ని వర్గాలు అభిమానిస్తాయి. కానీ తెలుగు జాతి మొత్తం అభిమానించే, ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికే పండుగ రోజు. ప్రతి ఒక్కరూ స్మరించుకునే రోజు. మనకు తెలిసిన, మన కళ్లముందు కనిపించిన యుగపురుషుడు ఎన్టీఆర్. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం మనం చరిత్రలో చూడలేదు' అంటూ పార్టీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఘనంగా కీర్తించారు.

### సినీ, రాజకీయాల్లో సింహం

'ఎన్టీఆర్ జీవితంలో ఎన్నో మలుపులు -మరెన్నో మెరుపులు, ఇంకెవరి జీవితంలో లేని మజిలీలున్నాయి. ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగిగా ప్రస్థానం మొదలుపెట్టి.. తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్ట్‌గా ఎదగడం.. ప్రజల కోసం పార్టీపెట్టి ముఖ్యమంత్రి కావడం.. అనితరసాధ్యం. ఎన్టీఆర్ జీవితం పూల పాన్పు కాదు... నిరంతర పోరాటంతోనే ఎదిగారు. స్వీయ క్రమశిక్షణ, నీతి నిజాయితీ, పట్టుదల ఆయన ఆభరణాలు. పాలు అమ్ముతూ చదువుకున్నా, ప్రభుత్వ ఉద్యోగం చేసినా, సినిమాల్లో నటించినా, రాజకీయాల్లోకి వచ్చినా ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని వీడలేదు. ఒక సామాన్య రైతుబిడ్డగా పుట్టి.. 33 ఏళ్ళు వెండితెర జీవితంలోనూ, 14 ఏళ్ళ రాజకీయ జీవితంలోనూ అద్వితీయ చరిత్ర సృష్టించారు. అందుకే, ఎన్టీఆర్ పేరు తలుచుకుంటే చాలు... నరాల్లో ఉత్తేజం వస్తుంది. కొండనైనా ఢీ కొట్టగలం అనేంతగా ఆత్మవిశ్వాసం వస్తుంది. పట్టుదల వస్తుంది. ఎన్టీఆర్ విగ్రహం ఒకసారి చూసి మీరు ఏ సంకల్పం చేసినా అది సాధించే శక్తి మీకు వస్తుంది. చైతన్యరథంపై తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ నాటి అవినీతి రాజకీయాలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన గర్జించారు. ఆయన ప్రసంగాలు చూస్తుంటే ఆకాశం ఉరిమినట్టు ఉండేది. పార్టీపెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డ్ సృష్టించిన వ్యక్తి ఒక్క ఎన్టీఆర్ మాత్రమే' నని చంద్రబాబు ఎన్టీఆర్ చరిత్రను గుర్తు చేశారు.

### ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా

'ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా. రైతుకు నేస్తం. తాడిత పీడితులకు ధైర్యం. యువతకు భవిష్యత్తు. మహిళలకు అండ. కార్మికులకు అభయం. అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు మన ఎన్టీఆర్. తనను వెండితెర ఇలవేల్పు చేసిన తెలుగుప్రజల రుణం తీర్చుకునేందుకు ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే ఎంత కష్టమైనా వెనకడుగు వేయలేదు. 60 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చి చరిత్ర సృష్టించారు. అవినీతి రాజకీయాలను కడిగి పారేయాలన్న పట్టుదలే ఆయనను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. 'సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు' అనేది పార్టీ సిద్ధాంతంగా మార్చారు. అధికారం అంటే బాధ్యత అని చాటి చెప్పారు. పదవి అంటే సేవ చేసే అవకాశమని నిరూపించారు. పాలకులు అంటే సేవకులు అని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చిన నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ పార్టీ పెట్టి.... కూడు గూడు గుడ్డ తన విధానమన్నారు. పార్టీ గుర్తులో ఇల్లు, నాగలి, చక్రంతో తన ప్రాధాన్యాలు వివరించారు. 43ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూపొందించిన జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగుజాతి ఉన్నంతవరకూ ఎన్టీఆర్ గుర్తుంటాడు. ఈ జెండా ప్రజలకు సేవ చేస్తుందంటూ' అశేష ఆహూతుల మధ్య చంద్రబాబు భావోద్వేగంతో ప్రకటించారు.

### రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది

పసుపు జెండా అంటే... దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలికిన జెండా! పసుపు జెండా అంటే.... తెలుగువారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన జెండా. తెలుగువారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన జెండా. పసుపు జెండా అంటే.... ఆడబిడ్డలకు అండగా నిలిచిన జెండా. పసుపు జెండా అంటే.. రైతన్నల కన్నీరు తుడిచి వెన్నంటే ఉన్న జెండా. పసుపు జెండా అంటే... విజన్‌తో తెలుగుజాతికి విజయాన్నిచ్చిన జెండా! తెలుగు ప్రజల నమ్మకం, విశ్వాసం, భవిష్యత్, భరోసా! ఆ జెండా చూస్తుంటే ఎక్కడలేని విశ్వాసం వస్తుంది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాలనలో కొత్త ఒరవడికి ఎన్టీఆర్ ఆద్యులుగా నిలిచారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలని రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చారు. అందరికీ పక్కా ఇళ్లు... బడుగులకు జనతా వస్త్రాలు అందించారు. వృద్ధాప్య పెన్షన్లు, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, గురుకుల పాఠశాలల ఏర్పాటు, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు ఆస్తి హక్కు... సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉద్యోగాల కల్పన, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం... ఇలా సంక్షేమాన్ని -అభివృద్ధిని సమతుల్యం చేశారు. పటేల్ -పట్వారీ వ్యవస్థ రద్దు చేశారు. సింగిల్ విండో విధానం తెచ్చారు. బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### రాజకీయాల్లోకి రాకముందే ప్రజా సేవ

'రాజకీయాల్లోకి రాకముందు కూడా ఎన్టీఆర్ ప్రజల కష్టాల గురించే ఆలోచించేవారు. అందుకే ప్రజలు కష్టాల్లో ఉంటే నేనున్నానంటూ ముందుకొచ్చి సాయం చేసేవారు. 1952 సంవత్సరంలో రాయలసీమలో కరువు వచ్చినప్పుడు, 1962లో భారత్-చైనా మధ్య యుద్ధం జరిగినప్పుడూ విరాళాలు సేకరించారు. 1965లో భారత్ -పాకిస్థాన్ల మధ్య యుద్ధం జరిగినప్పుడు, 1972లో రాష్ట్రంలో కరవు వచ్చినప్పుడు, 1977లో దివిసీమ ఉప్పెన సంభవించినప్పుడు వేలాదిమంది చనిపోయారు. ఆ సమయంలో నేనున్నానని అండగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్. మార్చి 29, 1982లో టీడీపీ ఏర్పడిన రోజు. ఈ మార్చికి 43 ఏళ్లయింది. 4 దశాబ్దాల్లో ఎన్నో మైలురాళ్లు దాటాం. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నాం. ఆయన స్ఫూర్తితోనే సంక్షేమానికి, సంస్కరణలకు పెద్దపీట వేస్తున్నాం. 2024లో ప్రజలిచ్చిన తీర్పుతో విధ్వంసంనుంచి అభివృద్ధి వైపు ముందుకెళ్తున్నాం. పేదరికంలేని సమాజం కోసం మన నాయకుడు తపించారు. ఆయన ఆశయం కోసం శాశ్వతంగా పేదరిక నిర్మూలన చేసి ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతి ఒక్కరి జీవితంలో జీవన ప్రమాణాలు పెంచాలనేది టీడీపీ సంకల్పం. నా తెలుగు కుటుంబం, ఆరు శాసనాలు... ఈ రెండు గేమ్ ఛేంజర్‌గా తయారవుతాయి. ఎన్టీఆర్ ఆశీస్సులు మనపై ఎప్పుడూ ఉంటాయి. 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రభాగంలో తెలుగు జాతి నిలుస్తుంది. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పిస్తూ, ఉన్నతంగా ఎదగాలి, విజయం సాధించాలని ఈ కడప మహానాడులో సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.



చైతన్యరథం

# తిరుగులేని తెలుగుదేశం!

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు

నా తెలుగు కుటుంబం

## సుదీర్ఘ చరిత్రను గుర్తు చేస్తూ రాజకీయ తీర్మానం - మరో 40యేళ్ల సమర్థ పాలనకు సత్సంకల్పం



తెలుగువారి ఆత్మగౌరవం ప్రమాదంలో పడినప్పుడు.. తెలుగు గడ్డపై ఢిల్లీ పెత్తనం విశృంఖలంగా సాగుతున్నప్పుడు.. జాతి అస్థిత్వాన్ని కాపాడటంతోపాటు మన ఔన్నత్యాన్ని చాటడానికి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రాముడు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తెలుగు గడ్డపైన సంక్షేమ శ్రేయోరాజ్యాన్ని నెలకొల్పాలని, సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లని నినదించి దాన్నే పార్టీ విధానంగా మార్చి ప్రజలకు జవాబుదారీగా ఉండే రాజకీయ వ్యవస్థకు ఆయన పురుడు పోశారు. పార్టీని స్థాపించిన వెంటనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా సుమారు 35 వేల కిలోమీటర్ల చైతన్య రథయాత్ర చేపట్టి ప్రజలతో విస్తృతంగా మమేకమయ్యారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థత పాలన ఒకవైపు.. ఢిల్లీ పెత్తనం మరోవైపు అడుగడుగునా ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న సమయంలో.. ఎన్టీఆర్ ప్రజలందరికీ ఒక ఆశాకిరణమయ్యారు. ఫలితంగా పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తిరుగులేని ప్రజాభిమానంతో ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రేసేతర ప్రభుత్వాధినేతగా ఎన్టీఆర్ కొలువు తీరారు.

### 43 వసంతాల తెలుగుదేశం

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకనే సమాజంలోని అణగారిన వర్గాలకు, కులాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చింది. బడుగుల బతుకుల్లో వెలుగులు నింపి, నిరుపేదల ఆకలి తీర్చి.. గూడులేని దీన జనులకు నీడనిచ్చింది. మహోజ్వలంగా మొదలైన తెలుగుదేశం ప్రస్థానం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఒక ప్రాంతీయ పార్టీని పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా నిలిపిన ఘనత కూడా తెలుగుదేశానిదే.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తెలుగుదేశం తన బాధ్యతను నిర్వహించడంలో అన్నీ పార్టీలకన్నా ముందున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలో తెలుగుదేశం నిర్వహించిన పాత్ర రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో తెచ్చిన మార్పులు, ప్రవేశపెట్టిన ఆలోచనలు ప్రజల, రాష్ట్రాభివృద్ధికి దోహదపడ్డాయనడంలో సందేహం లేదు.

ప్రజా సంక్షేమ పాలనకు బాటలువేసి భారత రాజకీయ చరిత్రలో సంక్షేమ అధ్యాయానికి, పేదల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది. కేవలం రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఎన్నో పథకాలకు తెలుగుదేశం పార్టీ స్ఫూర్తిగా నిలిచింది. నాటినుంచి నేటివరకు ఎన్నో విజయాలను తెలుగుదేశం పార్టీ సాధించింది. ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రూ.2లకే కిలో బియ్యం, నిలువనీడ లేనివారికి పక్కా ఇళ్లు, సగం ధరకే చేనేత వస్త్రాలు, నిరాధార పేద వితంతువులకు, కూలీలకు పింఛన్లు, భూమిలేనివారికి భూవసతి, పిల్లలకు పాల పంపిణీ వంటి ఎన్నో వినూత్న పథకాలకు దేశంలోనే తొలిసారి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం. అలాగే చారిత్రాత్మకమైన మాండలిక వ్యవస్థను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు.

అన్న ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తున్నారు. ఎన్టీఆర్ పాలనలో సామాజిక సంస్కరణలు తెస్తే, చంద్రబాబు ఆర్థికాభివృద్ధి, విద్యుత్ సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం మరియు పాలనలో అనేక కీలక సంస్కరణలు తెచ్చారు. 'కదులుదాం రండి మనం జన్మభూమికి.. తల్లి పాల రుణం కొంత తీర్చడానికి' అంటూ దేశంలోనే ప్రప్రథమంగా ప్రజలను పాలనలో భాగస్వాములను చేసింది తెలుగుదేశం పార్టీనే. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి పుంజుకునేలా చేసింది. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధిపథాన నడిపిస్తూనే ప్రజలకు మెరుగైన సేవలు, పథకాలను తెలుగుదేశం పార్టీ అమలు చేసింది. పోలవరం ప్రాజెక్టు, ప్రజారాజధాని నిర్మాణాలు పూర్తి చేయడంతోపాటు అభివృద్ధి వికేంద్రీకరణకు తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సామాజిక పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచడం, దీపం-2 పథకం కింద మహిళలకు ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు సరఫరా, డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన వంటి ఎన్నో ఘన విజయాలను ఎన్డీఏ కూటమిలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం సాధించింది. దేశ విదేశాల్లో చిక్కుకొని వేదన అనుభవిస్తున్న తెలుగువారిని స్వదేశానికి తీసుకువచ్చి వారికి అండగా నిలబడింది. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు 'మన మిత్ర - వాట్సాప్ గవర్నెన్స్'ను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తొలి ఏడాది పాలనలోనే రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షల ఉద్యోగాలను తెలుగుదేశం ప్రభుత్వం ఆకర్షించింది. రైతులు, యువత, కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తల క్షేమమే తెలుగుదేశం పార్టీకి ముఖ్యమని భావించి వారికి అందించే ప్రమాద భీమాను రూ.5 లక్షలకు పెంచింది. పార్టీ ప్రస్థానంలో కార్యకర్తలదే కీలకపాత్ర. గత సైకో పాలనకు స్వస్తి పలకడంలో కీలకంగా వ్యవహరించారు. వారి త్యాగ ఫలమే నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీగా కేంద్రంలో క్రియాశీలకంగా వ్యవహరించగలుగుతోంది.

భారత దేశ రాజకీయాల్లో, పాలనలో రీ ఫార్మ్స్‌కు నాంది పలికింది టీడీపీ. రేపు దేశం ఏం ఆలోచిస్తుందో... ఈ రోజు తెలుగుదేశం ఆలోచిస్తుంది. ఈ క్రమంలో తెలుగు దేశం తెచ్చిన సంస్కరణల తరువాత కాలంలో దేశవ్యాప్తంగా అమలు చేశారు. మనం చేసిన నిర్ణయాలు దేశం మొత్తం ఫాలో అయ్యాయి. ఇది గర్వకారణం. తెలుగు దేశం ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది. కానీ పోరాటాలతో మళ్లీ నిలదొక్కుకుని ప్రజలకు మంచి పాలన అందించింది. తెలుగుదేశం అధికారానికి దూరమైన ప్రతిసారీ రాష్ట్రం అంధకారమయం అయ్యింది. నిరంతరం అభివృద్ధి జరగాలంటే అభివృద్ధి రాజకీయాలు చేసే తెలుగుదేశం సుస్థిరంగా అధికారంలో ఉండాలి. అప్పుడు ప్రజల జీవితాల్లో సమూల మార్పులు సాధ్యమవుతుంది.

తెలుగుదేశం పార్టీని గుండెల్లో పెట్టుకొని ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయసాధన కోసం కృషి చేస్తున్న ప్రతి తెలుగువాడికి ధన్యవాదాలు. పేదరికాన్ని నిర్మూలించేందుకు చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4 పథకంలో భాగస్వాములవుదాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనకు అంకితమవుదాం. ప్రభుత్వ సేవలను ప్రజలకు తెలిపేందుకు, చేరువచేసేందుకు తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని చంద్రబాబుతో కలిసి నడవాలని ఈ మహానాడు పిలుపునిస్తోంది.

### జాతీయ రాజకీయాలు - టీడీపీ పాత్ర:

జాతీయ భావాలున్న ప్రాంతీయపార్టీ తెలుగుదేశం. తెలుగు ప్రజల ప్రయోజనాల కోసమే కాకుండా జాతీయ ప్రయోజనాల కోసం కూడా పని చేయటం జరుగుతోంది. సిద్ధాంత ప్రాతిపదికన, విధాన ప్రాతిపదికన తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపించడంలో అన్న ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రముఖపాత్ర పోషించారు. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీఏ ప్రభుత్వాల ఏర్పాటులోను, పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగాను తెలుగుదేశం పార్టీ చేసిన కృషి, జాతీయ రాజకీయాలపై చూపిన ప్రభావం ఎవరూ మరచిపోలేనిది. కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధమైన సహకార ధోరణి ఉండాలని, ఏవిధమైన పొరపచ్చాలు లేకుండా సామాజిక, ఆర్థిక అభివృద్ధికి రెండు ప్రభుత్వాలు కలిసి పనిచేయాలన్నది తెలుగుదేశం విధానం. తెలుగు ప్రజలు దేశంలో ఏ రాష్ట్రంలో ఉన్నా, విదేశాల్లో నివసిస్తున్నా వారి అభివృద్ధికి, శ్రేయస్సుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుంది. రాష్ట్రాల పునర్విభజన తరువాత తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

### ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటం

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పాత్ర అత్యంత విలువైనది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. ఈ బాధ్యతను తెలుగుదేశం సక్రమంగా నిర్వహించడంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు.

వైసీపీ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీల బాదుడు, పెట్రోల్, డీజిల్ రేట్లకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు "బాదుడే బాదుడు" కార్యక్రమం;

- (మిగతా వివరాలు 6లో)

### ఉగ్రవాద దాడి అతిహేయం

కాశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఉగ్రవాద దాడిలో చనిపోయినవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది. ఇది దేశ సమగ్రతపై దాడి. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి దేశమంతా ఏకతాటిపై నిలవాలి.ఆపరేషన్ సింధూర్ భారతదేశ చరిత్రలో ఒక సంచలన విజయం. మన దేశ సైనిక సమర్థతకు, సాహసోపేత చర్యలకు అద్దం పడుతుంది. ఆపరేషన్ సింధూర్ ఒక భద్రతా ప్రక్రియలో భాగంగా భారతదేశ ప్రజల ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వ చర్యలకు టీడీపీ మరియు కూటమి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉగ్రవాద నిర్మూలనకు మనవంతు సహకారం అందించడానికి అన్నివేళలా సిద్ధంగా ఉన్నాం.

ఉగ్రవాద దాడిలో చనిపోయిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీర జవాన్ మురళీనాయక్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తోంది. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతి తెలుపుతోంది. కూటమి ప్రభుత్వం మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల రూపాయల పరిహారం అందజేసి.. ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలబడడం జరిగింది.



# తిరుగులేని తెలుగుదేశం!

(5వ పేజీ తరువాయి)

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, దాడులకు నిరసనగా జిల్లా కేంద్రాల్లో మహిళా విభాగం ఆధ్వర్యంలో నారీ సంకల్ప దీక్ష; దళితులపై దాడులు, హత్యలకు నిరసనగా దళిత ప్రతిఘటన సభలు; ఉచిత ఇసుక రద్దుతో ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడ్డ భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఆదుకోవాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ చంద్రబాబు నాయుడు నిరసనదీక్ష; కరోనా మృతులకు పరిహారం, కరోనా బాధితులను అప్పటి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చంద్రబాబు నాయుడు సాధన దీక్ష; చెరువులు, కాలువల్లో ఇళ్ల స్థలాల పేరుతో జగన్ రెడ్డి పేదలకు చేసిన మోసంపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు; రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై రైతు కోసం తెలుగుదేశం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలంటూ, ఎయిడెడ్ స్కూల్ ప్రవేటీకరణకు, అక్రమ మైనింగ్ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్ల దుస్థితికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చి నిరసన; 2.3 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ జే బ్రాండ్స్ నిషేధించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా వైన్ షాపుల ముందు ఆందోళనలు; జంగారెడ్డిగూడెం కల్తీ సారా మృతుల కుటుంబాలను ఆదుకోవాలంటూ నిరసనలు; వైసీపీ పాలనలో హత్య, అత్యాచారాలకు గురైన మహిళలకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణుల నిరసన ర్యాలీ; నీరు-చెట్టు పెండింగ్ బిల్లులపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల కోసం న్యాయ పోరాటం చేసి విజయం సాధించింది. అమరావతి రైతు ఉద్యమానికి అండగా నిలిచి విజయం సాధించింది. గ్రామ బహిష్కరణకు వ్యతిరేకంగా చలో ఆత్మకూరును నిర్వహించింది. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్మాణాత్మకంగా కృషి చేసింది.

## ప్రజా చైతన్యంలో విజయం సాధించిన 'యువగళం'

ఐదేళ్ల జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రప్రజానీకంలో చైతన్యాన్ని రగిల్చింది. 2023 జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర ఐదు కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర జైత్రయాత్రలా సాగింది. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా యువనేత పాదయాత్ర సాగింది. ఉద్యోగాల్లేక నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేని మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసానిచ్చారు. ప్రజల కష్టాలువింటూ, కన్నీళ్ల తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించింది.

## క్యాడర్‌లో మనోస్థైర్యాన్ని నింపిన నిజం గెలవాలి

తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడును 53 రోజులపాటు జైలులో అక్రమంగా నిర్బంధించిన సమయంలో తీవ్ర మనోవేదనకు గురై అశువులు బాసిన 203 కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ 'నిజం గెలవాలి' పేరుతో నారా భువనేశ్వరి చేపట్టిన యాత్ర పార్టీకేడర్‌లో కొండంత బలాన్నిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 47రోజులపాటు 95 అసెంబ్లీ నియోజకవర్గాలను స్పృశిస్తూ 9,080కి.మీ.ల మేర 'నిజం గెలవాలి' యాత్ర సాగింది. చనిపోయిన పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి నేనున్నానని భరోసా ఇచ్చిన భువనమ్మ.. 3లక్షల రూపాయల చొప్పున 6 కోట్ల రూపాయలకు పైగా ఆర్థికసాయం అందజేశారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనలో దురాగతాలను ఎండగడుతూ రాష్ట్రం నలుమూలలా సుడిగాలి పర్యటన చేశారు.

## వైసీపీ విధ్వంసం -అడుగడుగునా అరాచకం

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనకు శ్రీకారం చుట్టిన జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. సంపద సమకూర్చే అమరావతిని నాశనం చేశారు. పోలవరం ప్రాజెక్టును సందిగ్ధంలో పడేశారు. జె ట్యాక్స్‌లతో భయపెట్టి పారిశ్రామికవేత్తలను తరిమేశారు. పాలన మరిచి ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలకే అధిక ప్రాధాన్య మిచ్చారు. అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడులు చేశారు. రాష్ట్రాన్ని కుల, మత, ప్రాంతాల వారీగా విభజించి అరాచక పాలన సాగించారు. ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై, ఇళ్లపై, ఆస్తులపై, దేవాలయాలపై దాడులు చేశారు. 300కు పైగా దేవాలయాలపై దాడులు చేశారు. విగ్రహాలను ధ్వంసం చేశారు. విజయనగరంలో రాములవారి విగ్రహం శిరస్సు తొలగించడం, అంతర్వేదిలో రథం తగులబెట్టడం, విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో 3 సింహాలు మాయం చేయడం, దేవాలయాల్లో హుండీలు దొంగతనం చేయడం, దేవాలయాల భూములు అన్యాక్రాంతం చేయడం, పూజారులపై దాడులు చేయడంవంటి హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు.

## స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం

వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజా సమస్యలపై నాటి ప్రభుత్వం మెడలు వంచేలా ప్రతిపక్షంలో ప్రజల తరపున పోరాటం చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేనన్ని అవమానాలు, కక్షసాధింపులు ఎదుర్కొన్నారు. చంద్రబాబు వయస్సు, రాజకీయ అనుభవానికి కనీస గౌరవం ఇవ్వకుండా అవమానిస్తూ, ఆయనపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది. 53 రోజులు జైల్లో పెట్టినా మౌనంగా భరించారు. ఇంట్లోనుంచి బయటకు రాకుండా తలుపులకు తాళ్లు కట్టడం, గృహ నిర్బంధాలు, వాహనాలపై దాడులు చేయడం, అసెంబ్లీలో ప్రశ్నిస్తే కుటుంబ సభ్యులను అవమానించడం, అసత్యాలు ప్రచారం చేయడం, తప్పుడు కేసులు పెట్టడం ఇన్ని అవమానాలు, దాడులు ఎదురైనా చెక్కుచెదరని స్థైర్యంతో పోరాడి వైకాపా మూకల్ని మట్టికరిపించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాలపై కట్టుకథలు, కాకి లెక్కలతో అరచేతిలో వైకుంఠం చూపించిన వైసీపీ ప్రభుత్వాన్ని అడ్రస్ లేకుండా చేశారు.

## ఆంధ్రప్రదేశ్ పున:నిర్మాణానికి పునరంకితమవుదాం

నలభై మూడేళ్ళు పూర్తిచేసుకున్న ఈ తరుణంలో ఎన్టీఆర్ ఏ ఆశయాల కోసం అయితే కలలు కన్నారో వాటిని నిజం చెయ్యడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలి. 'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ఎన్టీఆర్ పార్టీ పెట్టి... రాజకీయాలకు కొత్త అర్థాన్ని ఇచ్చారు. ఈ మూల సిద్ధాంతం స్ఫూర్తితో పార్టీ విధానాల్లో నూతనత్వాన్ని తెచ్చేందుకు కడప మహానాడు 6 శాసనాలను ప్రతిపాదించి ఆమోదించింది.

1. కార్యకర్తే అధినేత. 2. యువగళం. 3.సామాజిక న్యాయం-పేదల ప్రగతి. 4.స్త్రీ శక్తి. 5. అన్నదాతకు అండగా.. 6. తెలుగుజాతి - విశ్వఖ్యాతి వంటి శాసనాలతో మరో 40 ఏళ్లపాటు పార్టీ తిరుగులేని శక్తిగా పనిచేయడానికి, తదను గుణంగా ఫలితాలు సాధించడానికి నాంది పలకాలని కడప మహానాడు వేదికగా పిలుపునిస్తున్నాం.



# కూటమికి అపూర్వ విజయం చేకూర్చిన ఓటరు దేవుళ్లకు ధన్యవాదాలు

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి రాష్ట్ర ప్రజలు చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని అపూర్వ తీర్పు ఇచ్చారు. కూటమి ఒక ప్రభంజనాన్ని సృష్టించింది. ఎన్నికల్లో 94 శాతం విజయలక్ష్యాన్ని సాధించడం దేశ చరిత్రలో అరుదైన అనుభవం. ఎన్నికల్లో 57 శాతం ఓట్లతో ప్రజలు కూటమిని ఆశీర్వదించారు. ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ఠ, గౌరవం అమాంతం పెరిగాయి. రాజకీయ విశ్లేషకుల అంచనాలను మించి కూటమి 164 సీట్లు గెలుచుకున్నది. గత ఎన్నికల్లో 151 స్థానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీకి ఐదేళ్ళు గడిచే సరికి మధ్యన ఉన్న అయిదు అదృశ్యమై 11 సీట్లు మాత్రమే మిగిలాయి. ఉమ్మడి 13 జిల్లాలలో 8 జిల్లాలలో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదు. 2024 ఎన్నికలలో కూటమిలో తెలుగుదేశం పార్టీకి 45.60 శాతం, జనసేనకు 6.85 శాతం, బిజెపికి 2.83 శాతం రాగా, వైసీపీ కేవలం 39.37 శాతం ఓట్లకే పరిమితమైంది. లోక్‌సభ ఎన్నికలలో మొత్తం 25 స్థానాలకుగాను 21 స్థానాలు కూటమికి, 4 స్థానాలు వైసీపీకి లభించాయి. గతంలో ఏ రాజకీయ పార్టీ ఇంత ఘోరంగా ఓటమి చెందలేదు. జగన్మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా దక్కలేదు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి గతంలో ఎన్నడూ లేని విధంగా దేశ, విదేశాల్లో స్థిరపడిన ఎన్ఆర్ఐలు సెలవులు పెట్టి సొంత ఖర్చులతో స్వరాష్ట్రానికి వచ్చి కూటమి గెలుపుకోసం కృషి చేసిన విధానం వర్ణించలేనిది. కూటమి విజయంలో ఎన్ఆర్ఐల శ్రమ ఎంతోవుంది.వారందరికీ మహానాడు వేదికగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాము. పొరుగు రాష్ట్రాల్లో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ ఓటర్లు పెద్దఎత్తున స్వరాష్ట్రానికి వచ్చి ఓటు వేశారు. యువత, రైతులు, ఉద్యోగులు, మహిళలు, విద్యావంతులు, వ్యాపారులు, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందిన ప్రజలు వైసీపీ అవినీతి పాలనకు చరమగీతం పాడారు. తెలుగుదేశం కూటమికి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని అపూర్వ తీర్పు ఇచ్చిన ఓటరు దేవుళ్ళకు ఈ మహానాడు వేదిక ద్వారా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాం. 2019 ఎన్నికల్లో తాము మోసపోయామని జగన్ నిజ స్వరూపాన్ని గ్రహించిన ప్రజలు 2024లో



తమ తీర్పును తిరగ రాశారు. అవినీతిపరుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న దీక్షా దక్షతతో సుపరిపాలన, అభివృద్ధికి, పారదర్శకతకు పెద్ద పీట వేయగల సమర్థ నాయకుడు చంద్రబాబు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బలహీన వర్గాలకు ముఖ్యంగా యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. పార్టీలో ప్రభుత్వంలో యువతకు తగినన్ని అవకాశాలు కల్పించడానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటుంటారు. మారుతున్న సామాజిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీలో కొత్త రక్తాన్ని నింపేందుకు తగిన సమయం ఆసన్నమైంది. పార్టీ కమిటీలతో పాటు కీలకస్థానాల్లో యువ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో కుటుంబ సాధికార సారథులుగా, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు ఎక్కువమంది యువత ఇప్పటికే అవకాశాలు పొందడం జరిగింది. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పార్టీ యంత్రాంగాన్ని సమర్థంగా నడిపించే యువతకు అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది.

చైతన్యరథం

# అరాచక పాలనపై సింహగర్జన యువగళం!


- నాటి అనుభవాలకు అక్షర రూపమిచ్చిన లోకేష్
- యువగళంపై పుస్తకాన్ని సీఎంకు అందజేసిన యువనేత
- పుస్తకంగా తేవడాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు







కడప (చైతన్య రథం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేశారు. 2023 జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226 రోజులపాటు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పింది. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/ మున్సిపాలిటీలు, 2,097 గ్రామాలను స్పృశిస్తూ 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైసీపీ ప్రభుత్వం అడగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్టు చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. యువనేత లోకేష్‌ను అభినందిస్తూ, యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.



# యోగా బాటపట్టండి

- అది.. మళ్లీ మన జీవన విధానం కావాలి
- యోగా ప్రాముఖ్యతను ప్రపంచమే గుర్తించింది
- విశ్వవ్యాప్తం చేసిన ఘనత.. ప్రధాని మోదీదే
- జూన్ 21న విశాఖ కేంద్రంగా 'మహా యోగా'
- రికార్డులను తిరగరాసే రికార్డు సృష్టిద్దాం
- 'యోగాంధ్ర' తీర్మానంపై చంద్రబాబు పిలుపు

కడప (చైతన్య రథం): ప్రపంచానికి సరికొత్త జీవనమార్గాన్ని అందించిన యోగాను ప్రతి ఒక్కరూ అనుసరించాలని తెలుగు దేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. వేదకాలం నుంచే అభివృద్ధి చెందిన ప్రాచీన విజ్ఞానం యోగా అని, శారీరక ఆరోగ్యాన్ని పెంచి మానసిక ఒత్తిడిని నియంత్రించగల శక్తి దానికే ఉందని అన్నారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర తీర్మానంపై చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ –రాష్ట్రాన్ని యోగాంధ్రగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. 'మనం ఆధునిక, టెక్నాలజీ యుగంలో ఉన్నాం. రోజువారీ పనుల కారణంగా ఒత్తిడితో సతమతం అవుతున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లూ అనునిత్యం భయం, ఒత్తిడితోనే బతికాం. ఎప్పుడు ప్రొక్లెయిన్ వస్తుందో తెలీదు, ఎవరిపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తుందో తెలియక ఇబ్బందులు పడ్డాం. ఆ పరిస్థితులను సమర్థంగా, సమైక్యంగా తిప్పికొట్టగలిగాం. హ్యాపీ, హెల్దీ ఏపీ కోసం.. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలి. దీంతో మనలో శక్తి, ఏకాగ్రత



పెరుగుతుందని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏపీలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిద్దామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారని, మీ అందరిపై, రాష్ట్రంపై నమ్మకంతో చరిత్ర సృష్టించేలా యోగా డేను నిర్వహిస్తామని ప్రధాని మోదీకి మాటిచ్చానని చంద్రబాబు పేర్కొన్నారు. యోగాను ఘనంగా నిర్వహించి ఏపీని ప్రపంచ పటంలో పెడదామని పిలుపునిచ్చారు. యోగా అనేది జీవితంలో భాగం కావాలంటూనే.. వేదకాలం నుంచే అభివృద్ధి చెందిన ప్రాచీన విజ్ఞానం యోగా. శారీరక ఆరోగ్యాన్ని పెంచి మానసిక ఒత్తిడిని నియంత్రిస్తుందని వివరించారు. '2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ యోగా ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచమంతా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. మనదేశంలో పుట్టిన యోగా మోదీ చొరవతో విశ్వవ్యాప్తమైంది. యోగా ద్వారా శాంతిని ప్రమోట్ చేస్తున్నాం. వన్ ఎర్త్... వన్ హెల్త్ థీమ్‌తో ఈనెల 21నుంచి జూన్ 21వ వరకు యోగాను నిర్వహిస్తున్నాం. దీంతో మన బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. యోగా దినోత్సవాన్ని ఆర్కే బీచ్‌నుంచి భీమిలి బీచ్ వరకు 5 లక్షల మందితో నిర్వహించబోతున్నాం. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించడం ఎక్కడా జరగలేదు. 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా లక్ష్యం పెట్టుకున్నామని చంద్రబాబు వివరించారు. ఇంతకముందు గుజరాత్‌లో 1.53 లక్షల మందితో నిర్వహించారు... ఆ రికార్డును తిరగరాసేలా మనం 5 లక్షలమందితో నిర్వహించబోతున్నాం. 20 లక్షలమందికి యోగా సర్టిఫికెట్లు అందిస్తామని చంద్రబాబు చెప్పారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగా నిర్వహిస్తున్నామని, 21న నిర్వహించే యోగా దినోత్సవంలో పాల్గొనడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# మనకు మనమే సాటి.. పోటీ!

కడప (చైతన్య రథం): విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పోలవరం, అమరావతి ఏడాదిలోపే సాధ్యంచేసి చూపామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "పేదలు, బడుగు బలహీనవర్గాల కోసం పుట్టిన పార్టీ తెదేపా. ఎన్టీఆర్ పార్టీని స్థాపించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యువత, చదువుకునే వారిని ప్రోత్సహించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' సహా ఏ మూల సిద్ధాంతాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారో... ఆ విధానాలను సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. ఆటంకాలు లేకుండా తెదేపా, జనసేన, భాజపా పార్టీలు కూటమి ప్రభుత్వాన్ని పటిష్ఠంగా నడుపుతున్నాయి. సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే మొదలయ్యాయి. తెదేపా హయాంలో పీపీపీ విధానంలో విమానాశ్రయాల నిర్మాణం చేపడుతున్నాం. ల్యాండ్ పూలింగ్ విధానం తీసుకొచ్చింది చంద్రబాబు. పాపులేషన్ మేనేజ్మెంట్ విధానానికి శ్రీకారం చుడుతున్నారు. కోటిమంది సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెదేపా. ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది. సంక్షోభాలను ఎదురొడ్డి విజయవంతంగా ముందుకు సాగింది" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజకీయ తీర్మానంపై ప్రసంగిస్తూ.. 'ఈ రాజకీయ తీర్మానానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆఖరి తీర్మానంగా ప్రతి మహానాడులో ప్రవేశపెడతాం. గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఇదే తీర్మానం. మన తెలుగుదేశం పార్టీకి వన్నెతెచ్చినటువంటి నాయకుడు, చంద్రబాబుకి కుడి భుజమైన కింజరాపు ఎర్రన్నాయుడు ఇదే రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టేవారు. ఆయన అడుగుజాడల్లో ఈ అవకాశం నాకు కల్పించినందుకు చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు. పహల్గం సంఘటన ప్రతి ఒక్క భారతీయుడినీ కలచివేసింది. 26మంది చనిపోయారు. అందులో ఇద్దరు మన తెలుగు వారు కూడా ఉండడం చాలా బాధాకరం. ప్రధాని నరేంద్ర మోదీ ఒక ధృడ నిశ్చయంతో ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి మనం ఏంటో చూపించారు. 81 మంది ఉగ్రవాదుల్ని హత మార్చిన ఘనత మన భారత సైన్యానిది. మన ప్రధాని మోదీది. వాళ్ల వీరత్వానికి మనం ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఉగ్రవాదులకుగాని, ఉగ్రవాదుల్ని సపోర్ట్ చేస్తున్నటువంటి దేశాల వాళ్ళందరికీ కూడా క్లియర్ సందేశం ఇస్తున్నాం. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగిసిపోలేదు. శాంతిని ప్రేమించే దేశం ఈ భారత దేశం. అలాంటి శాంతిని దూరం చేయాలని చూస్తే వాళ్లకి అదే ఆఖరి రోజు అవుతుంది' అన్నారు.

'టీడీపీ పుట్టింది ప్రాంతీయ పార్టీ అయినా దేశ భక్తితో పనిచేశాం. దేశభక్తిని చాటుకొని మన కార్యక్రమాలు నిర్వహించాం. రాష్ట్రానికి దేశానికి ఉన్న సత్ సంబంధాన్ని గౌరవించాం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న అన్న ఎన్టీఆర్‌నుంచి నేటి చంద్రబాబు వరకు ఎన్నో కూటములు కేంద్రంలో నడిపాం. ఒకసారి చూస్తే... ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడిని ప్రధాని చేయాలన్న.. ముస్లిం వ్యక్తిని రాష్ట్రపతి చేయాలన్న, దళిత వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేయాలన్నా ఆ ఘనత మన టీడీపీకే దక్కింది. 43 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రం అనుసంధానంగా ముందుకు వెళ్తున్నాం. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలు దేశ సమగ్రత కోసం పనిచేస్తున్నాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి కట్టుగా ఈరోజు రాష్ట్రంలో, దేశంలో ఆటంకాలు లేకుండా కూటమిగా పనిచేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పోలవరం, అమరావతి వంటివి కేంద్రం ద్వారా ఏడాదిలోపే సాధించాం. తెలుగు దేశం పార్టీ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టింది. పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, మహిళలు, వెనకబడిన వర్గాల వారి కోసం పార్టీ పుట్టింది. అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు యువకులను రాజకీయాల్లో ప్రోత్సహించారు. నేడు చంద్రబాబు అదే మూల సిద్ధాంతంతో పార్టీలో యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రపంచంలో ఏం విధివిధానాలతో ప్రభుత్వాలు ముందుకు వెళ్తున్నా పార్టీని, రాష్ట్రాన్ని ముందుకు నడిపించేలా చంద్రబాబు పనిచేస్తున్నారు.



- తెదేపాను మించిన పార్టీ దేశంలోనే లేదు
- సంక్షోభాలనుంచి పైకిలేచే సామర్థ్యం మనది
- చరిత్రను తిరగ రాయగల విజయాలు మనవి
- అభివృద్ధి.. సంక్షేమం.. తెలుగుదేశం విధానం
- ఎన్టీఆర్.. చంద్రన్న.. లోకేష్ అన్న..
- సమర్థ నాయకత్వానికి నిదర్శనం.. ఆదర్శం
- 43 ఏళ్ల చరిత్ర సృష్టించాం..
- మరో 40 ఏళ్ల చరిత్రకు నాంది పలుకుదాం
- సూర్యచంద్రులున్నంత వరకూ పార్టీ ఉంటుంది
- రాజకీయ తీర్మానంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ నాంది పలికితే... చంద్రబాబు మరింత ముందుకు తీసుకెళ్లారు. 1982లో పార్టీ పెట్టినప్పుడు ఏపీలో డిగ్నిటీ ఆఫ్ లైఫ్ తెలుగువారికి లేదు. మన ఆత్మగౌరవం కోసం టీడీపీని పెడితే... దాన్ని 40 ఏళ్లపాటు అడుగడుగునా ముదుంకు నడిపిస్తూ ప్రపంచాన్ని తెలుగు వాడు జయించాలని... ప్రపంచ దిగ్గజ కంపెనీలకు అధిపతులు తెలుగువారు ఉండాలని మన అధినేత చంద్రబాబు తెలుగుజాతిని ముందుకు నడిపిస్తున్నారు. నమ్మకం, అభివృద్ధి టీడీపీతోనే నడిచేవి. రాష్ట్రంలోనే కాదు దేశం కూడా మన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్నాయి. పెన్షన్లు ఇచ్చినా, ఇళ్లు నిర్మించినా, రూ.2కే పేదలకు బియ్యం ఇచ్చినా, ఐటీడీఏ, విద్య వ్యవస్థలో మార్పులు, కరెంట్ ఉత్పత్తి, విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్లు, మహిళల హక్కులు, వెనబడిన వారికి రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ తెచ్చిన పార్టీ మనదే'నని రామ్మోహన్ నాయుడు అన్నారు.

చంద్రబాబు పాలనలో ప్రజల వద్దకే పాలన, జన్మభూమి, డ్వాక్రా సంఘాలు, ఐటీ, జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేశాం. కోవిడ్ సమయంలో ఈ మహానీయుడు పెట్టిన జీనోమ్ వ్యాలీనే కోవిడ్ వ్యాక్సిన్ కనిపెంటింది. ప్రపంచంలో కోట్లమందికి వ్యాక్సిన్ ఉపయోగపడేలా జీనోమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టింది మన చంద్రన్న. ఐటీ, టెలిగ్రామ్, పవర్ రిఫార్మ్ ఏర్పాటుకు చంద్రన్న నాంది పలికారు. దేశంలో 160 ఎయిర్ పోర్టులున్నాయి. మధ్యప్రదేశ్‌లో మరో రెండు రాబోతున్నాయి. మొత్తం 162 ఉన్నాయి. దేశంలో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణాల్లో పీపీపీ విధానం తెచ్చిన వ్యక్తి చంద్రబాబు. అమరావతి నిర్మాణానికి 32 వేల ఎకరాలు ఇచ్చారు. రైతుల త్యాగం చేశారు. ల్యాండ్ పూలింగ్ విధానాన్ని ప్రపంచంలోనే శ్రీకారం చుట్టి... ప్రపంచానికే ఆదర్శంగా నేడు చంద్రబాబు నిలిచారు. నదుల అనసంధానం ఆయన జీవితాశయం. కశ్మీర్‌నుంచి కన్యకూమరి వరకు నదులు అనుసంధానం చేయాలని వాజ్‌పేయి హయంలో చంద్రబాబు ప్రయత్నించారు. నేడు మోదీకి మళ్లీ ఆ విధానాన్ని చంద్రబాబు చూపిస్తే... నేడు ఆ కల సాకారం కాబోతుంది అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

'జనాభా అంటే పెద్ద భారం. ఆలోచన విధానంలో మార్పు తెచ్చారు. డబ్బు ఎంత ఉంటే ఎంత బలమో జనభా ఉంటే కూడా జాతికి అంత బలమని పాపులేషన్ విధానానికి శ్రీకారం చుట్టారు. పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. క్వాంటం వాలీ ఏర్పాటు చేయబోతున్నాం. వాట్ సీబీఎన్ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టూమారో అనేది నినాదం. నదుల అనుసంధానం, క్వాంటం వ్యాలీ, పీ4పై రాబోయే మూడేళ్లల్లో ప్రతి ఇంట్లో చర్చ జరిగే అంశాలు, అలాంటి అంశాలకు జన్మనిచ్చింది మన పార్టీ. పసుపు కార్యకర్తల వల్లే 43 ఏళ్లుగా ఎన్ని ఆటంకాలు వచ్చినా మునం ముందుకు సాగుతున్నాం. ఏ పార్టీకి అయినా ఇలాంటి అనుబంధం ఉందా? నాయకులు మారినట్టే కార్యకర్తలు మారిపోతారు. కానీ టీడీపీలో తరాలుమారిన తరం మొత్తం అదే జెండా అదే కండువాను కప్పుకునే వారు మన పార్టీలోనే ఉన్నారు. అటువంటి కార్యకర్తలను అధినేతలు చేసింది మన పార్టీ. సంక్షేమ నిధితో నారా లోకేష్ వారికి బీమా కల్పిస్తున్నారు. కార్యకర్తల కుటంబాలకు అండగా ఉంటున్నారు. వారి పిల్లలను చదివిస్తునారు. కార్యకర్తకు కష్టం వస్తే వాళ్ల భుజం భుజంతోడై కౌగిలిచుంకుంటున్నారు. క్రమశిక్షణతో ఉండే పార్టీ మనది. రాజకీయ పార్టీలో ఆర్గనైజేషన్ సోషల్ రీ ఇంజనీరింగ్ మనమే చేశాం. క్షేత్రస్థాయిలో ఇలా పార్టీని నడిపించే సత్తా ఎవరికీ ఉండదు. అది మన పార్టీకే సొంతం. ఒక ప్రాంతీయ పార్టీయే, కానీ కోటి సభ్యత్వం 45 రోజుల్లో చేశాం. అది మన అన్న లోకేష్ నాయకత్వంలోనే చేసి చూపించాం. నేడు అన్ని పార్టీలు శబాష్ అనే రీతిలో పార్టీ సభ్యత్వాన్ని నడిపించారు' అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

ఒడిశాలో 1999లో తుపాన్ వస్తే చంద్రబాబు సాయం చేశారు. ఉత్తరాఖండ్‌లో వరదల్లో తెలుగువారు చిక్కుకుంటే మనం రక్షించాం. ఉక్రెయిన్ వార్‌నుంచి తెలుగు వైద్య విద్యార్థులను కాపాడాం. హుద్ హుద్, కోవిడ్, బుడమేరు వరదలు వంటివి ఎలాంటివి వచ్చిన సాయం చేసిన పార్టీ మనది. 1985లో ఎన్టీఆర్‌ను దెబ్బకొట్టాలని, 2004లో 2009లో 2014లో మనల్ని కొట్టాలని చూశారు. గోడలు ఎన్ని కట్టినా వాటిని కూల్చుకుంటూ ముందుకు వెళ్లాం. సంక్షోభాల నుంచి అవకాశాలు ఎలా వస్తాయన్నది చంద్రబాబు చేసి చూపించారు. 2019లో వచ్చిన సంక్షోభం చాలా తీవ్రం. ఇక టీడీపీ పని అయిపోయింది అన్నారు. 5 ఏళ్లు నరకం చూశాం. కేసులు, ఆర్థికంగా ఇబ్బందులు, మానసికంగా వేదింపులు చూశాం. వీరత్వంతో పోరాడిన చరిత్ర టీడీపీది. ఐదేళ్ల పాలనలో ప్రజా వేదిక కూల్చడంతోపాటు మూడు రాజధానుల మాయతో అందరినీ ముంచేశాడు. ప్రశ్నిస్తే చంపేశాడు. బాదుడే బాదుడు. ఇంటికే దళితులను చంపి డోర్ డెలివరీ చేశారు. బూతులకు అసెంబ్లీని వేదిక చేశారు. కేంద్ర నిధుల్లో దోపిడీ చేశారు. ల్యాండ్, శాండ్, మైనింగ్, గిరిజన నిధుల్లో దోపిడీ, కల్తీ లిక్కర్‌తో వేల కుటుంబాలకు పెద్ద దిక్కు లేకుండా చేశారు. లిక్కర్‌లో అప్పులు తెచ్చుకొని దోచుకున్న దుర్మార్గుడు జగన్‌రెడ్డి. జగన్ రెడ్డికి ఇంకా అహం తగ్గలేదు. ఎవరు ఊహించలేని నిప్పుపై చేయి వేశాడు. అక్రమ కేసు పెట్టి 56 రోజులు చంద్రబాబును జైల్లో పెట్టాడు. పెద్దతప్పు చేశాడు. కాని, చంద్రబాబుపై చేయి వేస్తే 70 దేశాల్లో లక్షల మంది కార్యకర్తలు, అభిమానులు బయటకి వచ్చి ఆందోళనలు చేశారు. ఆ దెబ్బతో మట్టికరిచాడు. 2024 ఎన్నికల్లో ఊహకందని విధంగా 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో దేశంలో ఒకే పార్టీ గెలిచింది' అని రామ్మోహన్ నాయుడు ఉద్వేగంగా మాట్లాడారు.

43 ఏళ్ల చరిత్ర కాదు, మరో 40 ఏళ్ల చరిత్రకు నాంది పలకాలి. అది మన అన్న లోకేష్ ఆలోచన. 6 శాసనాలు చేశారు. యువశక్తి అంతా భయం భయంతో ఉంటే... బయటికి రాలేదు. ఒక యవకుడు బాధ్యత తీసుకున్నాడు. మన జాతి కోసం యువత గళం ముందుకు రాకపోతే.. నా గళంతో వస్తాని యువగళంతో ముందుకు వచ్చారు. కర్రలు పెట్టినా, గోడలు నిర్మించిన, కూర్చిలు లాగినా, వేదికలు కూల్చినా మడమ తిప్పని పౌరుషంతో 3 వేల కిలోమీటర్లు దేశ చరిత్రలో ఆ వయస్సులో ఎవరు చేయలేని పాదయాత్ర చేశారు. యువతలో సరికొత్త స్ఫూర్తి నింపారు. రాయలసీమలో యువత రాజకీయాల్లో రావడానికి ఆసక్తి చూపించారు. అన్న లోకేష్‌తో మేము నడవాలని సంకల్పించుకొని కదిలారు. అన్న యువగళం యాత్ర చరిత్ర తిరగరాసే యాత్రగా చేసి చూపించారు. ప్రజలకు నచ్చిన నాయకుడు, ప్రధాని మెచ్చిన నాయకుడు మన లోకేష్. ఆయన వద్ద పనిచేయడం నాకు ఎంతో గర్వకారణం. మంగళగిరిలో ఓడిపోయావు వేరే చోట పోటీ చేయమంటే... పారిపోయే పార్టీ మాది కాదు అని అక్కడే పోటీ చేసి 91,413ఓట్లతో మెజారిటీతో విజయం సాధించిన ఘనత మన యువ నాయకుడు లోకేష్ అన్నది. యువగళంతో పార్టీకి స్ఫూర్తి అందించారు. చంద్రబాబు 60కి పైగా ఎమ్మెల్యేను పార్టీలో తయారు చేశారు. పార్లమెంట్‌లో ఉన్న యంగెస్ట్ పార్టీ మనదే. యువతను ఎలా రాజకీయాల్లోకి తీసుకు రావాలో ఇతర పార్టీలకు మన పార్టీ ఆదర్శం. యంగెస్ట్ మంత్రి కేంద్ర కేబినెట్‌లో ఉన్నది మన పార్టీ నుంచే. ఆ పదవి నాకు ఇచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. 2013లో 12 ఏళ్ల క్రితం ఇదే వేదికపై ఆశీస్సులు ఇచ్చారు. ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్నానంటే ఆ ఆలోచన చంద్రబాబుదే. అన్న లోకేష్ ప్రతిపాదించిన ఆరు శాసనాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి.ఆ ఆరు ఆయుధాలు మనక దిక్సూచి. గ్రామంలో చేసే ప్రతి కార్యక్రమంలో ఆరు శాసనాలను జోడించి.. మరో 40ఏళ్లు మన పార్టీని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలి. సూర్య చంద్రులు ఉన్నంత కాలం మన పార్టీ ఉంటుంది. ఈ తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు' అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

# సీమ ద్రోహి జగనే!

కడప (చైతన్య రథం): రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం.. దగా.. గత ప్రభుత్వంలో జగన్ చేశారని ఏపీ నీటిపారుదల మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. కడపలో జరుగుతున్న మహానాడులో 'సమగ్ర సాగునీటి ప్రణాళికలతో ఉజ్వల ప్రగతి' అనే అంశంపై జరిగిన చర్చలో రామానాయుడు మాట్లాడారు. "2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమలో ఇరిగేషన్‌కు రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తే.. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే వెచ్చించింది. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని విధంగా సీఎం చంద్రబాబు.. హంద్రీనీవాకు బడ్జెట్‌లో రూ.3,800 కోట్లు కేటాయించారు. 2025 జులైనాటికి హెచ్ఎన్ఎస్ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి నిల్వ చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెబుతుంటారు. ఆయన సూచనల మేరకు రాయలసీమ రిజర్వాయర్లలో 261 టీఎంసీ నీటిని నిల్వ చేయగలిగాం. రాయలసీమను రతనాల సీమగా మార్చాలనేదే చంద్రబాబు ఆలోచన. గోదావరి నుంచి ఏటా 3వేల టీఎంసీ నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. అందులోనుంచి 200 టీఎంసీ నీరు తీసుకొని తెలుగు తల్లికి జలహారతి కింద 3 దశల్లో పోలవరం -బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తే 80లక్షల మందికి తాగునీరు లభిస్తుంది. 7.2లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 22.28 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగే అవకాశముంటుంది.

- **నీటి ప్రాజెక్టులపైనా నాటకాలాడారు..**
- **వైసీపీ పాలనలో తట్ట మట్టి ఎత్తిన దాఖలా లేదు**
- **సీమ నీటి ప్రాజెక్టులన్నీ తెదేపా ఘనతే...**
- **నీటి ప్రాజెక్టులంటే గుర్తొచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబే**
- **'సెట్టింగు'ల జగన్‌ను జనమే సెట్ చేశారు...**
- **మహానాడులో ఇరిగేషన్ మంత్రి నిమ్మల విసుర్లు**
- **నీటి ప్రాజెక్టులపై చర్చలో వైసీపీపై సెటైర్లు..**



పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమ మొత్తం పచ్చని పైర్లతో కళకళలాడుతుంది" అని నిమ్మల రామానాయుడు అన్నారు. 'వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. 18 నెలల పాటు పనులు ఆపేసి డయాఫ్రం వాల్‌ను ధ్వంసం చేశారు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేమని గత ప్రభుత్వంలో మంత్రి అంబటి అన్న మాటలు వైసీపీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. పోలవరం అప్పుడు పూర్తి చేస్తామని ఇప్పుడు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేసి చేతులెత్తేశారు.

నేడు 2025 డిసెంబర్‌కు డయాఫ్రం వాల్ పూర్తి చేసేలా నాయకుడు చంద్రబాబు పనిచేస్తున్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి.. ఆ వరద జలాలను అటు ఉత్తరాంధ్ర, రాయలసీమలకు తరలించేలా చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి గత ప్రభుత్వం ఒక్కరూపాయి బడ్జెట్‌లో పెట్టలేదు. ఒక్క అడుగు ముందుకు వేయలేదు. నేడు మన ప్రభుత్వం రూ.1,100 కోట్లు మొదటి బడ్జెట్‌లోనే పెట్టి పనులు పరుగులు పెట్టిస్తోంది. వెలిగొండ ప్రాజెక్ట్ అత్యంత వెనకబడిన జిల్లా ప్రకాశంలో ఉంది. అలాంటి ప్రాజెక్టును పూర్తి చేయకముందే జాతికి అంకితం చేసిన గొప్ప అసమర్థుడు మన గత ముఖ్యమంత్రి. ఇప్పుడక్కడ పనులే పూర్తి కాలేదు. టన్నెల్ 1, 2లో 6.2 లైనింగ్ పనులు పెండింగ్. సీసీ వాల్ నిర్మాణం పెండింగ్. రిజర్వాయర్ వద్ద నిర్వాసితులకు రూ.900 కోట్లు ప్యాకేజీ ఇవ్వలేదు. కాలనీలు నిర్మించి ఇస్తానని చెప్పి.. పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారు. పూర్తికాని ప్రాజెక్టును పూర్తి చేసినట్టు నాటకం ఆడిన జగన్‌రెడ్డి.. కుప్పంలో సినిమా సెట్టింగ్ వేసి నీరు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకున్న జగన్‌రెడ్డికి ప్రజలే బుద్ధిచెప్పారు' అని నిమ్మల ఎద్దేవా చేశారు. చంద్రబాబు పాలనా తీరుపై ఏం మొహం పెట్టుకుని బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యం పెట్టారని, ఆ విధంగానే పనులు సాగుతున్నాయని నిమ్మల వెల్లడించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని, నేడు చంద్రబాబు హయాంలో మెయిన్ కెనాల్‌కు రూ.1200 కోట్లు నిధులు కేటాయించి... 2025 నాటికి పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు పూర్తి చేసి విశాఖకు తాగునీరు, స్టీల్ ప్లాంట్‌కు నీరు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎక్కడా తట్ట మట్టి ఎత్తలేదు, షట్టర్లకు కనీసం గ్రీస్ కూడా పెట్టలేదని విమర్శిస్తూ.. ప్రస్తుత ప్రభుత్వంలో ఏడాదిలోనే మెయింటెనెన్స్‌కే రూ.700 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. రాయలసీమ అంటే టీడీపీకి ఎంతో అనుబంధముందని, తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, హెచ్ఎల్సీ, కేసీ కెనాల్ వంటి ప్రాజెక్టుల పేర్లు చెబితే అన్న ఎన్టీఆర్, చంద్రబాబే గుర్తుకొస్తారని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

---

# రైతులకు ఎన్డీయే ఊరట

**వరికి మద్దతు ధర పెంపుపై వ్యవసాయ మంత్రి అచ్చెన్న హర్షం**

కడప (చైతన్య రథం): దేశంలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. 2025-2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పలు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేయటంపట్ల రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. వరికి కొత్త మద్దతు ధర ప్రకటిస్తూ కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోద ముద్ర వేయడంతో క్వింటాల్ వరిపై రూ.69 పెంపుతో కనీస మద్దతు ధర రూ.2369 చేరుతుందని అచ్చెన్న పేర్కొన్నారు. ఈ పెంపు రైతులకు ఎంతగానో



ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు ప్రయోజనం చేకూరేలా వడ్డీ రాయితీని ప్రకటించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యనిర్వాహక అధ్యక్షుడిగా

# లోకేశ్‌ను నియమించాలి

- **పార్టీ శ్రేణులు కోరుతున్నారన్న మంత్రి పయ్యావుల**
- **గుంటూరు మినీ మహానాడులో తీర్మానం చేశామన్న ధూళిపాళ్ల**

కడప (చైతన్య రథం): మంత్రి నారా లోకేశ్‌కు కీలక పదవి ఇవ్వాలని తెదేపా సీనియర్‌నేత,ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కోరారు. కడప వేదికగా జరుగుతున్న మహానాడులో ఈ మేరకు



సీఎం చంద్రబాబుకు ఆయన ప్రతిపాదించారు. లోకేశ్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని కోరారు. దీనిపై గుంటూరు జిల్లాస్థాయిలో జరిగిన మినీ మహానాడులో తీర్మానం చేసినట్టు చంద్రబాబు దృష్టికి ధూళిపాళ్ల తీసుకెళ్లారు. అలాగే, మంత్రి నారా లోకేశ్‌ను తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ (కార్యనిర్వాహక అధ్యక్షుడు) చేయాలని పార్టీ కార్యకర్తల నుంచి డిమాండ్ వస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కార్యకర్తలతోపాటు నేతలంతా ఇదే కోరుకుంటున్నారని చెప్పారు. లోకేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలన్నది ఇప్పుడు అత్యవసరం అన్నారు. పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఇది సహేతుకమైన నిర్ణయమని పేర్కొన్నారు. కడపలోని 'మహానాడు' ప్రాంగణంలో ఆయన ఈమేరకు వ్యాఖ్యలు చేశారు.

# చంద్రబాబే మాకు స్ఫూర్తి

- **కేంద్రంనుంచి ఇతోధిక సాయం సాధిస్తున్నాం**
- **చంద్రబాబు దిశానిర్దేశమే అందుకు కారణం**
- **నాయకుడి స్ఫూర్తితో మరిన్ని నిధులు తెస్తాం**
- **మహానాడులో కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని**
- **జగన్‌రెడ్డి అసమర్థతపై ఘాటైన విమర్శలు**

కడప (చైతన్య రథం): గత ప్రభుత్వ హయాంలో కావాలసినంత మంది ఎంపీలున్నా.. రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మహానాడులో.. రాష్ట్రానికి కేంద్ర సహకారం అంశంపై ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రులను నిత్యం కలుస్తున్న చంద్రబాబు.. ఏపీకి ఎన్నో పథకాలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రానికి ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు తీసుకొస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు స్ఫూర్తితో తాము పనిచేస్తామని పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో నడిచే గ్రంథాలయంగా, నిత్య నూతన ఆలోచనల విజ్ఞాన క్షేత్రమైన విశ్వవిద్యాలయంగా అభివర్ణిస్తూ నమస్కారం చేశారు. ఓటమికి జడవని గుండెతో, ఒక చేతిలో పసుపుపచ్చ జెండాను, మరో చేతిలో అభివృద్ధి అజెండాను పట్టుకుని భవిష్యత్తుకు భరోసా ఇస్తున్న నాయకుడిగా యువనేత నారా లోకేష్‌ను అభివర్ణించారు. కడప గడపలో లక్షలాది పసుపు సైన్యం ఒకచోట కలిసిన సందర్భంలో, మనలాంటి వారు ఎక్కడున్నా, తిరిగి వచ్చి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నామని పెమ్మసాని అన్నారు. మరణం లేని మహానాయకుడు, అకుంఠిత దీక్షాపరుడైన నందమూరి తారక రామారావు స్ఫూర్తితో సేవాయజ్ఞంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. 2019 నుండి 2024 వరకు జరిగిన అరాచక పాలన అందరికీ తెలిసిందేనని, ఆ సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రకు భాగస్వామ్యపక్షాల పొత్తుతో జవసత్వాలు అందించారన్నారు. తెలుగు జాతి తలెత్తుకునేలా, ప్రపంచం మనవైపు చూసేలా అమరావతి రాజధాని అద్భుతంగా రూపుదిద్దుకోవడం చంద్రబాబు ఘనతేనన్నారు. చరిత్రలో అమరావతి నిర్మాణం మైలురాయిగా నిలిచిపోతుందని అంటూ.. పోలవరం ప్రాజెక్టును నిరంతరం ఫాలోఅప్ చేసి, ఆరిపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రమంత్రులతో అర్ధరాత్రి వరకు చర్చించి వెలిగించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రాయలసీమ ప్రాంతంలో 5 వేల కోట్లతో రెండు పారిశ్రామిక పార్కులు, 95 వేల కోట్లతో బీపీసీఎల్ పెట్రో కెమికల్ కారిడార్, రైల్వే ప్రాజెక్టుల కోసం ఈపాటికి 9 వేలకోట్లు, ఐదేళ్లలో 50 వేలకోట్లు వచ్చేలా కృషి చేసిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో రైల్వే బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కూడా రాకపోగా, ఈరోజు రూ.9 వేల కోట్లు వచ్చాయి. అమరావతికి 14 లైన్లు, 160 అడుగుల వెడల్పుగల రోడ్డును కేంద్రం ప్రతిపాదించింది.



చంద్రబాబు 230 అడుగుల రోడ్డు కావాలని అడిగారు. భారతదేశంలోనే అంత పెద్ద రోడ్డు లేదని గడ్కరీ అన్నారని, అయితే రాబోయే తరాల భవిష్యత్తు కోసం అంత రోడ్డు ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారని పెమ్మసాని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 90 రకాల స్కీములను నాశనం చేసిందని విమర్శిస్తూ.. వ్యక్తులను, వ్యవస్థలను మోసం చేయడం తప్ప జగన్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. నారా లోకేష్ పంచాయతీ మంత్రిగా ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప, గత ప్రభుత్వం ఒక్క రోడ్డూ వేయలేదని విమర్శించారు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి రూ.20 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నాం. 2014-19 మధ్య రావాల్సిన రూ.180 కోట్ల నిధులను జగన్‌రెడ్డి అడ్డుకున్నారు. ఆ నిధులను కేంద్రం నుండి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అలాగే రూ.2 వేల కోట్ల జాతీయ ఉపాధి హామీ నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని త్వరలో అందజేస్తామని సగర్వంగా చెప్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

# చైతన్యరథం



























THE VOICE
OF PEOPLE
LOKESH NARA












మహానాడు
TDP














NTR TRUST
ఉచిత వైద్య శిబిరం







# చెరగని చరిత్ర ఎన్టీఆర్

## - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



కడప(చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మహోన్నతమైన శిఖరాలపై నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ తెలుగుజాతి గుండెల్లో సజీవంగా నిలిచిపోయారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మహానాడులో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నివాళులర్పించి ప్రసంగించారు. అనితరసాధ్య చరితను సృష్టించిన ప్రజా నాయకుడు ఎన్టీఆర్ తెలుగుగడ్డ మీదే కాక యావత్ దేశంలో తెలుగు పతాక కీర్తి ప్రతిష్టను రెపరెప లాడించిన మహోన్నతుడు, నిబద్ధత, నిజాయితీకి నిలువెత్తు స్వరూపం అన్న ఎన్టీఆర్. తెలుగుజాతి చరిత్రను తిరగరాసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు. ఆయన నటించిన చిత్రం సంచలనం.. ఆయన రాజకీయం రారాజకీయమే. యుగపురుషునికి ఘనమైన నివాళి అర్పిద్దాం

**దివిసీమ కోసం జోలె పట్టిన మానవతావాది**

**మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప**



ఎన్టీఆర్ యుగపురుషుడు. నాడు దివిసీమ ప్రజల కోసం జోలె పట్టిన మానవతావాది. కాంగ్రెస్ పాలనలో అరాచకాలను అరికట్టేందుకు పార్టీ పెట్టి 9 నెలల్లోనే విజయదుందుబి మోగించారు. అధిక సీట్లు బడుగు బలహీన వర్గాలకు ఇచ్చి మార్పుకు శ్రీకారం చుట్టారు. నేను ఒక సామాన్య కార్తకర్త నుంచి డిప్యూటీ సీఎంగా ఎదిగానంటే అది ఎన్టీఆర్, చంద్రబాబు చలవ వల్లే. ప్రతి గ్రామంలో మౌలిక వసతులకు పెద్దపీట వేసి గ్రామాలకు పాలనను దగ్గర చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. నేడు అదేబాటలో చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుందని ఉద్ఘాటించారు.

**శాంతి కాముకుడు చంద్రబాబు**

**గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి**



హైదరాబాద్‌ను ఐటీకి హబ్‌ను చేసి ప్రపంచపటంలో నిలిపారు చంద్రబాబు. గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చి ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ అంటూ దేన్ని వదలకుండా దోచుకున్నారు. రాయలసీమలో అభివృద్ధి సంక్షేమంతో పాటు పారిశ్రామికంగా ఉరకలెత్తించి రాయలసీమను రతనాల సీమగా మార్చిన చరిత్ర చంద్రబాబుది. విద్యతోనే మార్పు సాధ్యమని చంద్రబాబు నమ్మారు. ప్రజలను విద్య వైపు నడిపించారు. శాంతి భద్రతలు విషయంలో టీడీపీకి ఉన్న నిబద్ధత ఏ పార్టీకి లేదు. గత ప్రభుత్వంలో దాడులకు పాల్పడిన వారికి పదవులు ఇచ్చారు. నేడు ప్రజల కోసం పని చేసిన వారికి పదవులు ఇచ్చి చంద్రబాబు గౌరవించారు.

**జగన్ పాలనలో విద్యుత్ రంగం నిర్వీర్యం**

**పశ్చిమగోదావరి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు**



2014 -19లో 9529 మెగా వాట్ల విద్యుత్ మిగులు ఉంటే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ పాలనలో సున్నాగా ఉంది. విద్యుత్ రంగంలో చంద్రబాబు విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారు. జగజ్జీవన్ వెలుగు జ్యోతి ద్వారా ఎస్సీ, ఎస్సీలకు ఉచితంగా విద్యుత్ అందించారు. నేడు 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారు. జగన్ పాలనలో 9 సార్ల విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారు. రూ.1,39,539 కోట్ల రుణ భారం విద్యుత్‌లో పెట్టి వెళ్లారు. రైతులకు నేనున్నా అనే భరోసా చంద్రబాబు కల్పిం చారు. రైతులకు రూ.450 కోట్లు సబ్సిడీలు కల్పించి 50 వేల మంది రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి రూ.85 వేల సబ్సిడీ ఇచ్చారు.

**చంద్రబాబు పూరించిన విప్లవ శంఖం**

**టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్**



గత ఐదేళ్ల అరాచక పాలనలో శాంతి భద్రతలు నశించాయి. ఏ తప్పు చేయకున్నా మన అధినేత చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. యోగివేమన పద్యంలో చెప్పినట్లు కర్పూరంలా చంద్రబాబు నేడు ఇక్కడ ఉన్నారు.. ఉప్పులాంటి జగన్ బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో బిక్కుబిక్కుమంటున్నాడు. చంద్రబాబు అభివృద్ధి కాముకుడు. నేడు కడపలో గడప గడప పసుపు రంగు పులుముకుంది. ఇది చంద్రబాబు పూరించిన విప్లవ శంఖం.

**బనకచర్లతో తెలంగాణ నష్టం లేదు**

**తెలంగాణ టీడీపీ నాయకులు దుర్గాప్రసాద్**



తెలంగాణలో నేడు వ్యవసాయం, నీటిపారుదల వ్యవస్థ అధ్వానంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతును ఆదుకున్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణ ప్రజలకు ఎటువంటి నష్టం లేదు. రాజకీయ లబ్ధికోసం టీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుంది. దీనిపై ఇప్పటికే ఎటువంటి చర్చకైనా సిద్ధమని టీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరాం. చంద్రబాబు నదులను అనుసంధానించి ప్రజలకు మేలు చేయాలని చూస్తే తెలంగాణలో రాజకీయం చేయాలని చూస్తున్నారు. మిగులు జలాలనే గోదావరి ద్వారా బనకచర్లకు ఇస్తారు. ఇది స్వాగతిం చాల్సిన విషయం.

# కరోనా కన్నా డేంజర్ వైసీపీ

## - గత ఐదేళ్ల పాలనలో విధ్వంసం: మహానాడులో ఎమ్మెల్యే గౌతు శిరీష



కడప(చైతన్యరథం): గత ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రజలు దుష్ట పీడను ఎదుర్కొన్నారు.. కరోనా కంటే భయంకరం గత వైసీపీ పాలన అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మం డిపడ్డారు. రెండోరోజు మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పించి ప్రసంగించారు. శ్రీకాకుళం జిల్లా తలరాతని మార్చేందుకు బావనపాడులో చంద్రబాబు పోర్ట్‌కు శంకుస్థాపన చేస్తే గత ప్రభుత్వం ఆపేసింది.. నేడు మళ్లీ ఆ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పలాసలో ఒక ఎయిర్ పోర్ట్ రాబోతోందని చెప్పారు. ఎన్టీఆర్ ఊపిరి పోసిన పార్టీ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సీఎం అనే పదానికి సరైన అర్థం సీబీఎన్ అని పేరు తెచ్చుకున్న వ్యక్తి చంద్రబాబు. అన్న అంటే నేనున్నా అంటూ లోకేష్ అండగా ముందుంటారు.. మూడో తరం నాయకులను కూడా పార్టీలో ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. 2014-19 మధ్య అంబేద్కర్ విదేశీ విద్యతో ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి జర్మనీలో ఉద్యోగం చేస్తున్నామని ఓ యువకుడు గర్వంగా చెప్పటం చంద్రబాబు వల్లే. ఈ రోజు ఇతర దేశాల నుంచి ఏపీకి కంపెనీలు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.

**ఎన్టీఆర్ జయంతిలో పాల్గొనడం ఆనందంగా ఉంది**

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



"విధ్వంసం నుంచి వికాసం వైపు" అనే తీర్మానాన్ని బలపరిచే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఎన్టీఆర్ జయంతిన మహానాడులో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ సినిమాలు చూస్తూ పెరిగాం. చంద్రబాబు విజన్, నాయకత్వ లక్షణాలు చూసి, విని, స్ఫూర్తి పొందాం. రాజకీయం అంటే అభివృద్ధి, సేవ అని నిర్వచించారు. ఆయన విజన్‌తో ప్రేరణ పొంది వ్యాపార రంగంలో ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాం. ప్రజా సేవ కోసం పుట్టిన పార్టీకి వారసుడిగా నిలవడం పెద్ద సాహసం. లోకేష్ ఆ సాహసాన్ని స్వీక రించి కార్యకర్తల మనసు గెలుచుకున్నారు. అటువంటి నాయకులతో కలిసి అడుగులు వేయడం మా అదృష్టం.

**ఎంతమంది సైకోలొచ్చినా రాజధాని అడ్డుకోలేరు**

**- అమరావతి ఉద్యమ మహిళ వినీల**



2024లో కూటమి ప్రభుత్వం రాకముందు ఏ వ్యవస్థలో చూసిన అప్పుల కుప్పలు అర్జీల తట్టలే దర్శనమిచ్చాయి. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలలో అతి కొద్దికాలంలో అభివృద్ధి పథం వైపు నడుపిస్తున్నారు. ప్రపంచస్థాయి మౌలిక వసతులతో అమరావతి రాజధాని పురుడుపోసుకుంటోంది. తుగ్లక్ చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు కూడా వెనక్కి వెళ్లిపోయాయని ధ్వజమెత్తారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా చంద్రబాబు కేంద్రం నుంచి రూ.11,440 కోట్లు తీసుకొచ్చారు. ఒకే ఒక్క జూమ్ కాల్‌తో నారా లోకేష్ అనకాపల్లిలో రూ.1.4 లక్షల కోట్లతో ఆదిత్య మిట్టల్ స్టీల్ కంపెనీ తీసుకొచ్చారు. అనంతపురంను ఆటో మొబైల్స్ హబ్‌గా, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, కడప, కర్నూలును సోలార్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఎంతమంది సైకోలు వచ్చిన అమరావతిని అడ్డుకోలేరు. రూ.5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని నిర్మా ణం చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# తెలుగుజాతికి రెండు కళ్లు ఎన్టీఆర్, చంద్రన్న

## - వారికి జీవితాంతం రుణపడి ఉంటాను: పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్






కడప(చైతన్యరథం): నాకు ఎన్టీఆర్ రాజకీయ జన్మనిస్తే.. నేడు ఇంతవాడినై మీ ముం దు మాట్లాడే అవకాశాన్ని చంద్రబాబు కల్పించారు..వారిద్దరికీ జీవితాంతం రుణపడి ఉంటానని పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ అన్నారు. మహానాడు రెండోరోజు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నివాళు లర్పించి ఆయన మాట్లాడారు. తెలుగు జాతికి, తెలుగు ప్రజలకు రెండు కళ్లలా అన్న ఎన్టీఆర్, చంద్రబాబులు చేసిన సేవలను భావి తరాలకు తెలియజేయాలని పుస్తకాలు తెచ్చాం. అన్నగారి చరిత్రను మనం తెలుసు కోవాలి. సినిమాల్లో ప్రపంచ నటుల్లో మేటి నటుడు ఎన్టీఆర్. ఏ దేశంలో..ఏ భాషలో అయినా రామారావులా వైవిధ్యంగా నటించిన నటుడు లేరు. పౌరాణికాలు, సాంఘికం, నాయక, ప్రతినాయక పాత్రలు, దర్శకత్వం, నిర్మాత ఇన్ని పాత్రలు ఒకే నటుడు చేశాడు. ఎన్టీఆర్‌కు ఎన్టీఆరే సాటి. ఆయన సినిమాలు సమాజంలో అన్ని వర్గాలను ప్రభావితం చేశాయి..ఒక సందేశాన్నిచ్చాయి. సమాజంలో మార్పు తెచ్చాయి. అందుకే తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. సినిమాల్లో ఆయన చేయికి నాలుగుసార్లు ఫ్యాక్చర్ అయింది. పుత్తూరు కట్టు కట్టే బేతాళరాజు వచ్చి చేయి విరగ్గొటాలని చెబిత చేయి చూపించాడు. ఆయన చేతిపై గట్టిగా ఒక్క దెబ్బ కొట్టి చేతికి మళ్లీ కట్టు కట్టారు. నిర్మాత ఈ చేతితో ఎలా సినిమా తియ్యాలి అని అడిగితే.. లేదు బ్రదర్ నేను శాలువా కప్పుకుంటా.. ఒక్క చేతితో ఫైట్ చేస్తా అని ఒక్క చేత్తోనే ఫైట్ చేసి సినిమాను ముగిం చారు. పట్టుదలకు మారుపేరు అన్న ఎన్టీఆర్, సేవకు నిదర్శనం. నాకు ప్రజలే హై కమాండ్ అని గొప్పగా చెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. కమ్యూనిజం, సోషలిజం, క్యాపిట లిజం ఉన్నాయి మీరు వచ్చి కొత్తగా చేసేది ఏంటి అని అడిగితే.. నాది మానవతావాదం అని సగర్వంగా చెప్పారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను అందరం కొనసాగించాలి. చంద్రబాబు పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని పిలుపునిచ్చారు.

### కూటమి పాలనలో అదుపులో నేరాలు

### మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

గత ప్రభుత్వ పాలనలో అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేశారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ఎన్నో ఆటంకాలు సృష్టించారు. రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చారు. యువత ప్రాణాలను సైతం కోల్పోయారు. గంజాయి మాఫియాతో పాటు ల్యాండ్ మాఫియా కూడా చెలరేగిపోయింది. చాలా మంది పేదల అస్తులను లాక్కుని వారిని విషాదంలో ముంచారు. అదేవిధంగా మహిళలపై అఘాయి త్యాలు, భూ కబ్జాలకు కూడా పాల్పడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై నేరాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చిం ది. గంజాయి విక్రయాన్ని నియంత్రించి యువత ప్రాణాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కాపాడారు. యాంటీ నార్కొటిక్స్, ఈగల్ వంటి ప్రవేశపెట్టారు.

### దుర్మార్గుడు జగన్‌రెడ్డి

### మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. కూటమి పాలనలో చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నారు. పట్టిసీమ ద్వారా సాగు నీరు అందించారు. పోలవరం పనులను 72 శాతం పూర్తిచేశారు. మారు మూల మడకశిర నియోజకవర్గంలో కూడా పరిశ్రమల స్థాపనకు చొరవ చూపించారు. రూ.15 వేల కోట్లతో సోలార్ ప్రాజెక్టులు పెట్టేందుకు చర్యలు తీసుకున్నారు. గత పాల నలో నిలిచిపోయిన ప్రాజెక్టులు నేడు పునఃప్రారంభం అవుతున్నాయి. కష్టపడే కార్య కర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి నేనొక ప్రత్యక్ష ఉదాహరణ. టీటీడీ బోర్డు మెంబరుగా అవకాశం కల్పించి ప్రోత్సహించారు. కడపలో కొంతమంది ప్రెస్ మీట్లు పెట్టి వైసీపీ అధికారంలోకి వచ్చాక టీడీపీ నేతల ఇళ్లపైన వైసీపీ జెండాలు కడతా మంటున్నారు. టీడీపీ జెండాలోని దారం పోగును కూడా పీకలేక పోయారు. వైసీపీ నేత ఉడత ఊపులకు భయపడేది లేదు.

### యోగాపై తీర్మానం అరుదైన సంఘటన

### పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

రాజకీయ సభలో యోగా మీద తీర్మానం చేసి ప్రవేశపెట్టడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన సంఘటన. తెలుగుజాతి ఆరోగ్యవంతంగా ఉండాలని పరితపించే వ్యక్తి చంద్రబాబు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా చేయాలని మోదీ ప్రతిపాదిస్తే.. విశాఖ వేదికగా యోగాంధ్రకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు.

# రాష్ట్ర వినాశనమే జగన్‌రెడ్డి లక్ష్యం

## ప్రజలు బాగుపడితే ఓర్వలేని రకం - పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి - సంక్షేమ విప్లవానికి నాంది: పట్టాభి



కడప(చైతన్యరథం): రాష్ట్ర వినాశనమే జగన్‌రెడ్డి లక్ష్యమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కడపలో రెండోరోజు మహానాడులో ఆయన మాట్లాడారు. వంశీ అందంగా ఉంటాడని జైలుకు వెళ్లి జగన్ చెప్పాడు. సర్వేపల్లిలో కాకాణి అందం చూసేందుకు నెల్లూరు వస్తాడేమో చూడాలి. రాష్ట్రం బాగుండటం జగన్‌కు ఇష్టం లేదు. అందుకే అమరావతి రాజధానికి 500 ఎకరాలు చాలంట? 5 కోట్ల మంది ప్రజలకు 500 ఎకరాలు చాలవా అంటున్నాడు. యలహంకలో 29 ఎకరాలు, పులివెందుకులో 5, ఇడుపులపాయలో 5, లోటస్ పాండ్‌లో 1, తాడేపల్లిలో 2 ఎకరాల్లో ఆయనకు ఇళ్లు ఉన్నాయి. నలుగురికి 49 ఎకరాలు కావాలి కానీ.. ఏపీకి 500 ఎకరాలు చాలంటున్నా డు. రాష్ట్రం పాడైపోయినా సరే నేను బాగుండాలనే స్వార్థం జగన్‌రెడ్డిది. రాష్ట్రానికి కంపె నీలు రావడం ఆయనకు ఇష్టం లేదు. ఉర్సా కంపెనీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఉర్సాకు రూ.99 పైసలకే ఎకరం ఇస్తున్నట్టు నిరూపించమని లోకేష్ ఛాలెంజ్ చేశాడు. దమ్ముంటే నిరూపించమని అంటే తోక ముడిచాడు. దేశంలోనే మన గ్రోత్ రేట్ 2వ స్థానంలో ఉంటే అథోగతి పాలయ్యామని ఆయన కరపత్రికలో తప్పుడు వార్తలు రాయి స్తాడు. ఇలాంటి దుర్మార్గులు మన రాష్ట్రంలో ఉండటం దురదృష్టకరం. 2012లో రూ.43 వేల కోట్ల అవినీతిలో మొదటి ముద్దాయి ఎవరు? అసెంబ్లీ ఎగొట్టి తాడేపల్లిలో ముసుగు వేసికొని కూర్చొంది ఎవరు? జైల్లో మగాడి అందాలు చూసేది ఎవరు? అమరా వతిని విధ్వంసం చేసింది ఎవరు? పోలవరంను పడుకోబెట్టింది ఎవరు? చిన్నాన్నను చంపింది ఎవరు? తల్లి, చెల్లిని తరి మేసింది ఎవరు? మీ బిడ్డ మీ బిడ్డ అంటూ పుట్టె ముంచింది ఎవరు? అని ప్రశ్నించారు. అలాంటి దుర్మార్గుడి చేతులో నుంచి నారా లోకేష్, చంద్రబాబు చేతుల్లోకి పాలన వచ్చి ప్రజలకు మేలు జరిగిందని వ్యాఖ్యా నించారు.

### సంక్షేమ విప్లవానికి నాంది

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



రాజమండ్రి మహానాడు నుంచి సంక్షేమ విప్లవానికి చంద్రబాబు నాంది పలికారు. ఓటు అనే అయుధంతో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేశారు. టీడీపీ సారథ్యంలో అధికా రంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు అమలుకు కృషి చేసింది. సూపర్ 6లో భాగంగా మొదటిగా దీపం-2 పథకాన్ని అమలు చేశారు. తల్లికి వందనం పథకాన్ని కూడా జూన్ 12న పాఠశాలలు తెరవకముందే అమలు చేయనున్నారు. గత ప్రభుత్వం అమ్మఒడి పేరుతో అవినీతికి పాల్పడింది. అన్నదాత సుఖీభవ కూడా జూన్ 12నే అమలు చేయనున్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న నగదుకు కోత పెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా సూపర్ 6లో భాగంగా ప్రకటించారు. ఈ పథకాన్ని అగస్టు 15 నుంచి అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ప్రతి యువత కష్టాన్ని యువగళం పాదయాత్ర ద్వారా మన యువ నాయుకులు లోకేష్ తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా ప్రతి నిరుద్యోగులకు నెలనెలా రూ.3000 అందించడమే కాకుండా 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు హామీ ఇచ్చారు. గడిచిన ఏడాది కాలంలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చారు.



### సింగపూర్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సింగపూర్: ఎన్టీఆర్ జయంతి వేడుకలు తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి 8:30 గంటలకు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ సజీవుడిగా నిలిచిపోయారన్నారు. ఎన్టీఆర్ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం సరిగమ గ్రాండ్ విందు ఏర్పాటు చేసిం ది. సాంప్రదాయ తెలుగు వంటకాలతో ఆతిథ్యం అందించారు.

# టూరిజంలో వైసీపీ ఉగ్రవాదుల విధ్వంసం

- అరకు కాఫీ..అరకు డ్రగ్స్ చేసేశారు
- జగన్‌రెడ్డి పాలనలో ఎన్నో అరాచకాలు
- నేడు పార్లమెంటులో అరకు కాఫీ సగర్వం
- మహానాడులో విశాఖపట్నం ఎంపీ భరత్



కడప(చైతన్యరథం): టూరిజంలో వైసీపీ ఉగ్రవాదులు ఆర్థిక విధ్వంసం సృష్టించారని విశాఖపట్నం ఎంపీ భరత్ ధ్వజమెత్తారు. మహానాడులో రెండో బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నివాళులర్పించి ప్రసంగించారు. కమ్యూనిజం లేదు నక్సలిజం లేదు ఉన్నదంతా టూరిజమే అన్న చంద్రబాబు మాటలు నేడు నిజమయ్యాయి.. విమర్శించిన నేతలే నేడు చంద్రబాబు పాలనను పొగుడుతున్నారని అన్నారు. 2014- 19 మధ్య 9 కోట్ల నుంచి 23 కోట్ల మంది టూరిస్టులు ఏపీకి వచ్చారు. ఆ సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ పాలనలో అరకు కాఫీ..అరకు డ్రగ్స్ అయింది. రుషికొండను బోడి గుండు చేయడం బాధాకరం. ఇలాంటివి చాలా జరిగాయి. బోటు టూరిజం ఆపేశారు.. విశాఖ ఉత్సవ్ లాంటి పండగలు ఆపేశారు. కశ్మీర్‌లో టూరిస్టులపై టెర్రరిస్ట్ అటాక్ జరిగింది.. మన రాష్ట్రంలో వైసీపీ ఉగ్రవాదులు టూరిజంలో ఆర్థిక విధ్వంసం చేశారు. రూ.500 కోట్లతో రుషికొం డలో బంగళా కట్టి విధ్వంసం చేశారు. నేడు చంద్రబాబు మళ్లీ అరకు కాఫీకి ప్రత్యేకత తెచ్చారు. వైజాగ్‌కు ఒక క్రూయిజ్ వచ్చింది. అండమాన్‌కు కూడా వెళు తుందని అను కుంటున్నాను. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడం, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా పర్యాటక రంగంలో నూతన ప్రణాళికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రాబోయే ఐదేళ్ల కాలంలో టూరిజంలో పెట్టుబడులు సాధించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా టూరిజం పాలసీని ప్రవేశపెట్టి..పర్యాటక రంగంలో 2 లక్షల ఉద్యోగాలు సృష్టించే దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మహానాడు వేదికగా అభినందిస్తున్నాం. అటు రాయలసీమ, ఉత్త రాంధ్రను పర్యాటక రంగంలో అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు. కడప గండికోట దేశంలో పెద్దగా ఎవరికి తెలియదు..ఇలాంటి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. 10 ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం టూరిజం లో ఉంటుంది. హైదరాబాద్‌లో టూరిజం డెవలప్‌మెంట్‌కు చంద్రబాబు చాలా చేశా రు... క్లీన్ హైదరాబాద్ కార్యక్రమం తీసుకొచ్చారు. నేడు స్వచ్ఛ మహానాడు ద్వారా ఇక్కడ తిన్న వస్తువులను క్లీన్ చేస్తున్నారు.

## ఇది కదా తెలుగువారి ఆత్మగౌరవం

కడపలో మూడురోజుల ఆతిథ్యం ఎలా ఉంటుందో అనుకున్నా. నా మిత్రుడి ఇంట్లో మూడురోజులు ఉన్నా. నన్నారీ షర్బత్ ఇచ్చారు..కారం దోష తినిపించారు. హిందీ యాక్టర్ ప్రియాంక చోప్రా..ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్నారు. ఆ ప్రయా ణంలో విశాఖ ఎయిర్‌పోర్ట్ వద్ద ఓ సిగ్నల్ వద్ద ఓ మహిళ జామకాయలు అమ్ము తుంది..జామకాయలు రూ.150 అంటే రూ.200 ఇచ్చింది.. రూ.50 ఉంచుకోమంటే వద్దని చెప్పింది ఆ మహిళ. ఇంకో రెండు జామకాయలు ఆ కొన్న మహిళకు వెళ్లి ఇచ్చిం ది.. ఇది కదా తెలుగు వారి ఆత్మగౌరవం అని అనిపించింది. అమెరికాలో మా అబ్బా యితో టూర్‌కి వెళితే ఓ ట్యాక్సీ డ్రైవర్ హెూటల్‌కు తీసుకెళ్లారు. ఆ 15 నిమిషాల ప్రయాణంలో ఒక ఆఫ్రికా దేశం నుంచి బానిసలుగా వచ్చి ప్రధాని ఎలా అయ్యారో డ్రైవర్ వివరించారు. పర్యాటకంలో కొన్ని విషయాలు జీవితాంతం మనకు గుర్తుండి పోతాయని తెలిపారు.

## మరోసారి ఎన్నిక హర్షణీయం

### కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్

టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉంది. హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప నాయకుడు నాయకత్వంలో పనిచేయడం గొప్ప అదృష్టం. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఎల్లవేళలా ఆయన నిర్ణయాలను ఆదేశాలను శిరసావహిస్తాం.

## తెలుగుదేశం పార్టీ కాదు..సేవా సంస్థ

### శాసనమండలి మాజీ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్

ప్రతి మహానాడులో రాజకీయ తీర్మానం అనేది ప్రత్యేకమైనది. తెలుగుదేశం పార్టీ రాజకీయ పార్టీ కాదు.. సేవా సంస్థ. ప్రజల రుణం తీర్చుకునేందుకు అనాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. ప్రజాధానాన్ని.. ప్రజాసంక్షేమం కోసం ఖర్చు చేసే విధంగా కార్యచరణ చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేసేందుకు నిరాకరించి ఓటు వేయకుండా ఇం ట్లోనే ఉండాలని నిర్ణయించుకున్న ప్రజలు.. ఎన్టీఆర్ స్థాపించిన స్థాపించిన టీడీపీకి ఓటేసి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చారు. అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే మన ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పదేళ్లు రాష్ట్రం వెనక్కివెళ్లింది. నాయకులు, కార్యకర్తలు వేధింపులకు తట్టుకుని నిలిచారు. కూటమి వచ్చాక చంద్రబాబు గాడిన పెడుతున్నారు.

## చంద్రన్న సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి

### శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎక్కడా తట్టెడు మట్టి వేసింది లేదు..కాలువల్లో పూడికతీత తీసింది లేదు. గుర్రపు డెక్కలతో కాలువలు నిండిపోయాయి. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు రాష్ట్రాన్ని సస్యశామలం చేసే దిశగా అడుగులు చేస్తున్నారు. 2014-19 మధ్య కాలంలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి రూ.1800 కోట్లు కేటా యిస్తే.. గత ప్రభుత్వం కేవలం రూ.800 కోట్లు మాత్రమే కేటాయించింది. నేడు టీడీపీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1100 కోట్లు కేటాయించాం. నాగావళి, వంశధార కరకట్టలను బాగు చేసేందుకు, వాటికి అనుసం ధానం చేసేందుకు కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంది. ప్రతి ఎకరానికి సాగు నీరు, ప్రతి ఇంటికి తాగునీరు దిశగా అడుగులు వేస్తున్నారు.

## విద్యుత్ సంస్కరణల్లో దేశానికే రోల్ మోడల్

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

విద్యుత్ సంస్కరణలకు రాష్ట్రంలోనే కాదు.. దేశానికే రోల్ మోడల్ మన ముఖ్య మంత్రి చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్‌ను 17 మంది ముఖ్యమంత్రులు పరిపాలిస్తే.. 16 మంది ముఖ్యమంత్రులు విద్యుత్ ఉత్పత్తి చేసింది కేవలం 5 వేల మెగావాట్లు.. మన ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలోనే 15 వేల మెగావాట్ల ఉత్పత్తి అయింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసింది. కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి గత ప్రభుత్వం తీసుకువచ్చింది. చంద్రబాబు అపార అనుభవంతో.. బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చే విధంగా నిరం తరం కృషి చేస్తున్నారు.









# సీమ బాగు టీడీపీ చలవే

## ప్రతి నీటి ప్రాజెక్టూ.. తెదేపా హయాంలోనే: పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి

కడప (చైతన్య రథం): రాయలసీమను రతనాలసీమగా తీర్చిదిద్దడం తెలుగుదేశానికే సాధ్యమని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. మహనీయుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడును కడపలో నిర్వహించాలని నిర్ణయించిన చంద్రబాబు, లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్ణయించడం ఆనందంగా ఉందని, వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణం చేస్తూ ప్రభుత్వం పునర్నిర్ణయం తీసుకోవడాన్ని కడప జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన శ్రీనివాసులు రెడ్డి.. సభా కార్యక్రమాల్లో మాట్లాడారు. రాయలసీమ రైతాంగం గురించి, ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ టీడీపీ అని సగర్వంగా ప్రకటించారు. 1982లో టీడీపీని స్థాపించిన తర్వాత, అధికారంలోకి వచ్చి రైతు సమస్యల పరిష్కారానికే ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. అదే ఆశయంతో హంద్రీనీవా, గాలేరు -నగరి, కెసి కెనాల్ మోడరైజేషన్, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులన్నింటినీ చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే



రూ.3,800 కోట్లతో పూర్తిగా 565 కిలోమీటర్లు మోడరైజేషన్ చేసిన పనులను వైసీపీ నేతలు కళ్లుతెరిచి చూడాలన్నారు. 2014-19 మధ్య కాలంలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.80వేల కోట్లు ఖర్చు చేస్తే, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రూ.20వేలకోట్లు ఖర్చుచేసి, రూ.18వేల కోట్లు బకాయిలు పెట్టి రాయలసీమ నీటిపారుదల వ్యవస్థను నాశనం చేసిందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమకు గుండెలా పనిచేసేదని, చంద్రబాబు నిర్మించిన పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019-24 మధ్య జగన్మోహన్ రెడ్డి రూ.12వేల కోట్లతో జీఓలు ఇచ్చి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు కానీ, పనులు అడుగు కూడా ముందుకు కదల్లేదన్నారు. 2014-19 మధ్య గండికోట ప్రాజెక్టును పూర్తిచేసి సీబీఆర్, చిత్రావతి, పైడిపాలెం ప్రాజెక్టులతో పులివెందులకు నీళ్లిచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 50ఏళ్లుగా పులివెందులలో ప్రజాప్రతినిధులుగా ఉన్న వైఎస్ కుటుంబం.. పులివెందులకు సాగునీటి కోసం డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయకుండా రైతులకు అన్యాయం చేశారని, కడపజిల్లా ప్రజలను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేస్తున్న చంద్రబాబు.. రాయలసీమకు ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. రాయలసీమకు టీడీపీ మంచి చేసిందా? వైసీపీ మంచి చేసిందా? అనే అంశం మీద వైసీపీ నేతలు ఓపెన్ డిబేట్‌కు రావాలని శ్రీనివాసులురెడ్డి సవాల్ విసిరారు. యువనేత నారా లోకేష్ కార్యకర్తల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపుతున్నారని, టీడీపీ 75ఏళ్ల సమావేశం లోకేష్ అధ్యక్షతన జరగాలని, చంద్రబాబు తర్వాతి స్థానం లోకేష్‌కు ఇవ్వాలని కడప మహానాడు కోరుకుంటోందని పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

## ప్రజల గుండెల్లో సజీవం ఎన్టీఆర్

- ఆయన చరిత్ర భావితరాలకు స్ఫూర్తి
- చంద్రబాబు బాటలో రాష్ట్రం అభివృద్ధి పథం
- గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అశోకగజపతిరాజు



కడప(చైతన్యరథం): తెలుగువారి ఘనతను చాటి చెప్పిన ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలని పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మాజీ కేంద్ర మంత్రి అశోక గజపతిరాజు పేర్కొన్నారు. మహానాడులో రెండోరోజు సభలో వారు మాట్లాడారు. ముందుగా బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక చరిత్ర.. ఆయన రాయలసీమ ముద్దుబిడ్డ. ఆయనను ఆదరించి ఆశీర్వదించింది రాయలసీమ. నటుడిగా ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రధాన కారణం రాయలసీమ. మహానాడు ఎలా ఉండా లో ఆనాడే అన్నగారు నిర్దేశించారు. ఆయనకు తోడుగా నాడు చంద్రబాబు మమ్మ ల్ని గైడ్ చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేసేవారు. ఇవాళ పార్టీ ఈ స్థాయిలో ఉండ టానికి కార్యకర్తల బలమే కారణం. రాయలసీమ ప్రజల కోసం తెలుగు గంగ, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టులు తెచ్చారు. నేడు విజనరీ నాయకుడు చంద్రబాబు బాటలో అభివృ ద్ధి పథాన పయనిస్తోంది. పార్టీ మరో 30 ఏళ్లు అధికారంలో కొనసాగాలి. సోషల్ మీడి యాలో దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి. బయటకు వస్తున్న పాములను తరిమికొట్టాలి.. అన్నగారి ఆశయాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు.

**ప్రజల గుండెల్లో సజీవం ఎన్టీఆర్**



మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ తెలుగువారి ఘనతను చాటి చెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆయన ఆదర్శంగా తీసుకుని రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి బాట పట్టించాలి. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు బాటలో అందరం నడవాలి. పసుపు అంటే పుణ్యమైన రంగు.. ఆ చక్రం శ్రమజీవుల కోసం, ఆ నాగలి రైతుల కోసం.. ఆ గుడిసె అందరికీ ఇళ్ల కోసం..ఇది పేదల కోసం పుట్టిన జెండా.. ప్రజల కోసం నిలిచిన పార్టీ..ఆత్మగౌరవంతో బతకాలని ఎన్టీఆర్ కాంక్షించారు. నాడు అక్రమ కేసులు పెట్టినా సీఎం హెూదాలో కోర్టుకు వెళ్లి సమాధానం ఇచ్చారు. కోట్ల స్కామ్‌లలో కొంతమంది వాయిదాలపై వాయిదాలతో గిన్నీస్ రికార్డులకు ఎక్కుతున్నారు. చంద్రబాబును అక్రమంగా 52 రోజులు జైల్లో పెట్టినా ఆయన అధైర్యపడలేదు. గత నీచ ప్రభుత్వం లాంటి పాలనను నేను ఎప్పుడూ చూడలేదు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి ఉన్నంత వరకు తెలుగుదేశం ఉంటుంది. ప్రజల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం.. ఆత్మగౌరవాన్ని పెంచే పార్టీ టీడీపీ. తెలుగువారి కీర్తిని చాటి చెప్పాలి.. ఏ దేశమేగినా.. ఎందు కాలిడినా పొగడరా.. నీ తల్లి భూమి భారతిని.. నిలపరా నీ జాతి నిండు గౌరవాన్ని అంటూ నినదించారు. భవిష్యత్ యువతదే.. కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఇదీ.. రియల్ స్క్రిప్ట్!

- కడప గడపలో మహానాడు చూసి ప్రత్యర్థుల నోళ్లు మూతపడాలి
- నదీ అనుసంధానానికి పూనుకున్న చంద్రబాబు అపర భగీరథుడే
- సీమ డిక్లరేషన్.. లోకేష్ నాయకత్వ సమర్థతకు నిలువుటద్దం..
- కడప మహానాడు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఉద్ఘాటన



కడప (చైతన్యరథం): ఆనాడు దేవుడి స్క్రిప్ట్ అంటూ తెదేపా కార్యకర్తలను అరెస్టులతో ఇబ్బంది పెట్టింది వైసీపీ. జగన్‌రెడ్డి విధ్వంస నాయకత్వంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. నేడు దేవుడి గడప కడపలో మహానాడు ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే.. ఏది దేవదేవుడి స్క్రిప్టో ప్రజలకు అర్థమవుతుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన అనంతరం జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్‌రెడ్డి పాలన సాగిందని, ఆయన పాలనలో ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయి ప్రాణాలు పోయాయన్నారు. గుండ్లకమ్మ, రాఘవేంద్ర ప్రాజెక్ట్ గేట్లు ఎత్తుకుపోయారని, పోలవరాన్ని దారుణంగా దెబ్బతీశారని దుమ్మెత్తిపోశారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో సమగ్ర ప్రణాళిక సిద్ధంచేసి, సాగునీటి ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టిస్తున్నారు. జలయజ్ఞం పేరిట ధనయజ్ఞం చేసి కమీషన్లు కొల్లగొట్టం కాదు... నీటి సంరక్షణ, నదుల అనుసంధానం, మైక్రో ఇరిగేషన్‌ను ఒక ప్రణాళికతో ఎలా చేపట్టాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలని వైసీపీకి హితవు పలికారు. నీటి ప్రాజెక్టులపై అపారమైన మేధస్సు కలిగిన చంద్రబాబు.. అపర భగీరథుడిలా గోదావరి కృష్ణా నదిని అనుసంధానించి.. పట్టిసీమ ద్వారా రాయలసీమకు నీరివ్వడం చారిత్రక ఘట్టమేనన్నారు. రాయలసీమలో వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన యువనేత నారా లోకేష్.. సీమలో డిక్లరేషన్ ప్రకటించి సాగు, తాగునీటి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటున్నారని అభినందనలు తెలిపారు. గుండ్రేవుల, వేదావది, బైరవానితిప్ప, మడకశిర బ్రాంచ్ కెనాల్, గండికోట వంటి ప్రాజెక్టులు చంద్రబాబు హయాంలో పూర్తైనవేనని గుర్తు చేస్తూ.. గత ప్రభుత్వంలోలాగ గంట అరగంట కాకుండా నిర్దుష్టమైన ప్రణాళికతో 2027నాటికి పోలవరం పూర్తి చేస్తానని ప్రకటించిన మొనగాడు చంద్రబాబని కీర్తించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని ఒడిసి పట్టి.. రాష్ట్ర ప్రగతికి సోపానాలు అందించేలా కృషి చేస్తున్న చంద్రబాబుకి, తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి నిమ్మల రామానాయుడికి జయనాగేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధి విజనరీతోనే...

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు**



కడప (చైతన్య రథం): పగతి పథంలో ఆంధ్ర రాష్ట్ర పరుగులు విజనరీ పుణ్యమేనని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. రానున్న 30 ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగాలో.. అందుకు ఎలాంటి పాలసీలు తేవాలో.. వాటిని సాంకేతికతకు ఎలా అనుసంధానించాలో ముందస్తు ప్రణాళికలతో ఆచరణలో పెడుతున్న సీఎం చంద్రబాబుకు ధన్యవా దాలు తెలిపారు. 'ఆయన అడుగెస్తే యువగళం.. ఆలోచిస్తే సాంకేతిక విప్లవం.. చేయి కదిపితే పదిమందికి సాయం.. కన్నెర్ర చేస్తే శత్రువుల గుండెల్లో దడ దడ.. ఆయనే యువనేత, భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ అంటూ ప్రశంసలు కురిపించారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన అనంతరం ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ.. 'మన తలసరి ఆదాయాన్ని రూ.36లక్షలకు తీసుకెళ్లడమే విజన్-2047 అన్నారు. ప్రస్తుతమున్న 70శాతం అక్షరాస్యతను 2047నాటికి 100 శాతం తీసుకెళ్లాలని, ఇంటినుంచే పురుషులు, మహిళలు ఉద్యోగాలు చేసుకునేలా విజన్-2047 ప్రణాళికలను చంద్రబాబు రచించారన్నారు. ఏపీని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలన్న నాయకుడు చంద్రబాబు ఆశయాన్ని ప్రతి ఒక్కరూ బలంగా సమర్థించాలని కోరారు. ఆసియా ఖండంలో గొప్పగా చెప్పుకునే సింగపూర్, ఎడారి ప్రాంతం దుబాయ్, రెండో ప్రపంచ యుద్ధంలో బూడిదైన జపాన్, పొరుగుదేశం చైనాలకంటే వేగంగా వృద్ధి సాధించగల వనరులు, మౌలిక సదుపాయాలు మనకూ ఉన్నాయని, నాయకుడు చంద్రబాబు సంకల్పసిద్ధితో వాటికి మేటిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మన రాష్ట్రానికి పోర్టులున్నాయి. కొత్త పోర్టులు నిర్మించుకుంటున్నాం. విమానాశ్ర యాలున్నాయి. కొత్తవీ వస్తున్నాయి. సమర్థ నాయక త్వంతో భారీగా పెట్టుబడులు సాధిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ రైల్వే జోన్ సాధించు కుంటున్నాం.. రూ.72 వేల కోట్లతో వివిధ రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయి. అమరావతిలో కొత్త రైల్వేమార్గం ఏర్పాటు చేయబోతున్నాం. రూ.55 వేల కోట్లతో జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. రూ.1.2లక్షల కోట్లతో జాతీయ రహదా రుల విస్తరణకు పూనుకుంటున్నాం. లక్ష్య సాధనవైపు వేగంగా పరు గులు తీస్తున్న ఆంధ్రలో-రూ.36 లక్షల తలసరి ఆదాయం కావాలంటే చంద్రబాబు నాయకత్వాన్ని సుస్థిరం చేయాలని ఎమ్మెల్యే రామాంజనే యులు పిలుపునిచ్చారు. ఒక్క ఛాన్స్ వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు రద్దు చేసి, మౌలిక వసతులను నాశనం చేసి.. రాష్ట్రాన్ని పాతికేళ్లు వెనక్కి తీసుకెళ్లాడని దుమ్మెత్తిపోశారు. ఆంధ్ర రాష్ట్రం అనుకున్న లక్ష్యాలు సాధించాలంటే సీఎం చంద్రబాబు నాయ కత్వం సుస్థిరం కావాలంటూనే.. పార్టీకి కట్టుబడి పనిచేసే ప్రతి ఒక్క రినీ యువనేత లోకేష్ గుర్తిస్తారని రామాంజనేయులు స్పష్టం చేశారు.

# తెలుగు జాతికి ఎన్టీఆర్ వెలుగు



● సచివాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

● చిత్రపటం వద్ద సీఎస్, కార్యదర్శుల నివాళి

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు జయంతి మే 28న ఏటా రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన మీదట, బుధవారం ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సీఎం ముఖ్య కార్యదర్శి యం రవిచంద్ర, ప్రొటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్‌రావు తదితర అధికారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రఖ్యాత తెలుగు నటుడుగానే కాకుండా రాజకీయ జీవితంలోనూ ఆదర్శవంతంగా నిలిచారని గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమానికి వినూత్న కార్యక్రమాలకు నాంది పలికారని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన సామాజిక న్యాయం, వికేంద్రీకరణ, ప్రజా కేంద్రీకృత పరిపాలన, అన్నిటికంటే ముఖ్యంగా పేదలందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం, రెండు రూపాయలకే కిలో బియ్యంవంటి మార్గదర్శక సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగు జాతి గౌరవాన్ని జాతీయ అంతర్జాతీయస్థాయికి తీసుకువెళ్లడంలో ఎన్టీఆర్ కృషి చేశారు. ఆయన సేవలకు గుర్తుగా ఆయన జ్ఞాపకార్థం ఎన్టీఆర్‌కు తగిన గౌరవాన్ని ఇచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఎన్టీఆర్ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**అసెంబ్లీ భవనంలో...**

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం అసెంబ్లీ భవనంలో సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ సారథ్యంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళి అర్పించారు. ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలు, ముఖ్యంగా పేదల సంక్షేమానికి అందించిన పథకాలను ప్రత్యేకంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజకుమార్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌తో అనుబంధం ప్రత్యేకం

- పరిపాలనలో యముడిని అనేవారు
- అవినీతిని సహించే వారు కాదు
- కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ క్రిష్ణయ్య



అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో బుధవారం జయంతి వేడుకలు నిర్వహించారు. కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.క్రిష్ణయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ పేరే ఓ సంచలనం.. తెలుగు సినిమా చరిత్రలో ప్రభంజనం సృష్టించి రాజకీయాల్లో అడుగుపెట్టిన ఎన్టీఆర్ గొప్ప సంస్కరణ లకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. సీఎం ఉన్నప్పుడు గుడివాడ ఆర్డీవోగా ఉన్నా.. ఆయనతో కలిసి పనిచేశా..మా ఇద్దరి అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది. తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు రిటర్నింగ్ అధికారిని అయిన నా దగ్గర నా నామినేషన్ సమర్పించారు. గెలిచిన తరవాత ధ్రువీకరణ పత్రాన్ని అందజేశాను. రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పుడు గుంటూరు జాయింట్ కలెక్టర్గా ఉన్న తనను ఆయన కార్యాలయంలో సంయుక్త కార్యదర్శిగా తీసుకున్నారు. పరిపాలనలో ఓ యముడిని అనే వారు. అవినీతిని అసలు సహించేవారు కాదు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు ఎందరో జీవితాలను మార్చింది. కరణం వ్యవస్థను రద్దు చేయడంతో పాటు మండల వ్యవస్థ ను పరిచయం చేశారు. ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కు తుంది. సన్న బియ్యం అందించి పేదలు రెండు పూటలా అన్నం తినేలా చేశారు. రెసిడెన్షి యల్ స్కూళ్లను అందుబాటులోకి తేవడంతో ప్రతిభావంతులైన పేదలకు విద్యా ఫలాలు దక్కాయి. ఆ తరవాత కూడా విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. తెలుగు గంగ పథకంతో రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల్లోనూ నీటి కొరతను తీర్చారు. ఇలాంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయా లతో రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు అని నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకు న్నారు. ఏపీపీసీబీ సభ్య కార్యదర్శి, చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, జాయింట్ చీఫ్ ఎన్వి రాన్‌మెంట్ ఇంజనీర్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఏపీపీసీబీ సీనియర్ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల పురోగతిపై మోదీ వీడియో కాన్ఫరెన్స్
## పాల్గొన్న సీఎస్ విజయానంద్, అధికారులు



అమరావతి (చైతన్యరథం): దేశంలోని పలు ప్రాజెక్టుల పురోగతిపె ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో బుధవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ అంశాలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కార్యక్రమం, నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల ప్రగతి, రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజెక్టు పురోగతి, ఒడిస్సా ఇంటిగ్రేటెడ్ ఆనందపూర్ బ్యారేజ్ ప్రాజెక్టు పురోగతి, సెమీకండక్టర్ ఎకో సిస్టమ్ ఇన్ ఇండియా అంశంపై సమీక్షించారు. ఆయా శాఖలు, ప్రాజెక్టులకు చెందిన ఉన్నతాధికా రులు ఢిల్లీ నుంచి పాల్గొనగా రాష్ట్రం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఐటీఈ అండ్ సీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం

- కాపు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి



విజయవాడ (చైతన్యరథం): సామాన్య కుటుంబంలో పుట్టి ఎంతో ఎత్తుకు ఎదిగిన మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ ఎంతోమందికి ఆదర్శప్రాయుడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొ రేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం కాపు కార్పొరేషన్ కార్యాలయం లో చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పేదవర్గాలకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ప్రజాప్రతినిధులు గురించి అందరికీ తెలిసిందని, కిలో రెండు రూపాయల బియ్యం, ఆడపిల్లకు ఆస్తి హక్కు ఇచ్చిన ఘనత ఆయనదేనన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చి, రాష్ట్రంలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. ఎంతోమంది యువతకు రాజకీయ అవకాశాలు కల్పించారని చైర్మన్ కొత్తపల్లి గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం కాపు కార్పొరేషన్ కింద అన్నీ కలుపుకొని రూ.4,600 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. కాపు భవనాలు 4చోట్ల తప్ప మిగిలినచోట కాన్సిల్ చేశారని, రివ్యూ చేసి కాన్సిల్ చేసిన వాటిని పునరుద్ధరిస్తామన్నారు. గృహిణి అనే ఒక కొత్త స్కీమ్ కూడా తేవాలని ప్రభుత్వం యోచిస్తుందని, ఆ పథకం కింద మొత్తం కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఆర్థికంగా చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా చేయూత అందిస్తామన్నారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులు ఉండవని, కూటమి ప్రభుత్వంపై బ్యాంకర్లకు ఎంతో నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో కాపు కార్పొరేష్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కృష్ణమూర్తి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ

● ఫిబ్రవరి మూడో వారంలో నిర్వహణ

● తూర్పు నావికాదళ అధికారి సమీర్ సక్సేనా

● సచివాలయంలో సీఎస్ విజయానంద్‌తో సమీక్ష



అమరావతి (చైతన్యరథం): వచ్చే ఏడాది ఫిబ్రవరి 14 నుంచి 24 వరకు విశాఖపట్నం లో భారత నౌకాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ జరగనుంది. వివిధ దేశాల నౌకా దళాలతో సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు నిర్వహించే అంతర్జాతీయ సము ద్ర వ్యాయామ ప్రక్రియగా దీనిని పేర్కొనవచ్చు. ఈ మేరకు బుధవారం విశాఖపట్నం తూర్పు నావికా దళం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమయ్యారు. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మిలాన్ 2026 నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.విజయానంద్ మాట్లాడు తూ త్వరలో జరిగే ఫ్లీట్ రివ్యూకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందించి ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు అన్నివిధాలా తోడ్పాటును అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఫ్లీట్ రివ్యూ తో అంతర్జాతీయంగా దేశానికే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా విశాఖపట్నానికి మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. పర్యాటకంగానూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ ఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా వివిధ దేశాల నావికాదళ అధికారులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నందున అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందని సీఎస్ చెప్పారు. ఫ్లీట్ రివ్యూ నేపథ్యంలో విశాఖపట్నం నగరాన్ని అన్నివిధాలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా రహదారులను మెరుగుపర్చడం, సుందరీ కరణ, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని విశాఖ కలెక్టర్, వీఎంఆర్‌డీఏ, విశాఖ పోర్టు ట్రస్ట్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, తూర్పు నావికాదళం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న వివిధ సివిల్ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ, ఇతర మౌలిక సదు పాయాలు మెరుగుపరిచేందుకు ఆకాశమే హద్దుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు సూచించారు. తూర్పు నావికాదళం వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా మాట్లాడుతూ ఫ్లీట్ రివ్యూకు 145 దేశాలను ఆహ్వానించామని.. ఆయా దేశాలకు చెందిన నావల్ చీఫ్‌లు, ఇతర ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కమొడోర్ అబి మాథ్యూ, ఏపీ నావల్ ఆఫీసర్ ఇన్‌చార్జి కమొడోర్ రజనీష్ శర్మ, సివిల్ మిలటరీ లైజన్ అధికారి వై.కె.కృష్ణారావు పాల్గొన్నారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్, వీఎంఆర్‌డీఏ, పోర్టు ట్రస్టు, తదితర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# అచ్చెన్నను అభినందించిన అధినేత చంద్రన్న

**•మహానాడు వేళ ఆత్మీయ ఘట్టం... దేవుడి గడపలో అధినేత ఆశీస్సులు**





కడప (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. కడపలో జరుగుతున్న మహానాడు సందర్భంలో భాగంగా అధినేత ఆయన్ను దగ్గరకు పిలిచి మరీ! వ్యవసాయ శాఖా మంత్రుల మీ పని తీరు బాగుందని కితాబిస్తూ.. రానున్న కాలంలో ఇదే ఉత్సాహంతో పనిచేసి పార్టీకీ ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తీసుకుని రావాలని భుజం తట్టారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన కీలక నేతగా, అన్నయ్య ఎర్రన్నాయుడు ఆశయ సాధనలో భాగంగా అచ్చెన్నాయుడు పనిచేస్తున్న వైనం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యంగా సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న ఉత్తరాంధ్రకు మేలు చేయాలన్న తలంపుతో పార్టీ ఆదేశాలను, ప్రభుత్వ మార్గ నిర్దేశాలను అర్థం చేసుకుని ఆయన పనిచేస్తున్న వైనం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని కితాబిచ్చారు. సుదీర్ఘ కాలంగా పార్టీని నమ్ముకుని ఉన్నకింజరాపు కుటుంబం అంటే తనకు ప్రత్యేక అభిమానం అని, శ్రీకాకుళం అంటే తన మదికి ఎర్రన్నాయుడే గుర్తుకు వస్తారని, ఆయన దేశ రాజకీయాలలో రాణించి, ఆ రోజు ఎన్టీఆర్ నుంచి తన వరకూ అందరి ఆదరాన్నీ అభిమానాన్నీ అందుకున్నారని, ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన చొరవ తనను ఆకట్టుకునేదని, ఆయన మరణానంతరం ఆయన చైతన్యంతో ఆయన స్ఫూర్తితో అచ్చెన్నాయుడు పనిచేస్తూ ఉన్నారని ప్రశంసల వాన కురిపించారు. పార్టీ మరియు తాను కష్ట కాలంలో ఉన్నప్పుడు వెన్ను చూపక శత్రు మూకలు ఎన్నో మాటలు అన్నా అవమానించినా కూడా అవేవీ పట్టించుకోకుండా ఆరోజు విపక్షంలో పార్టీ ఉన్నప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా విశిష్ట సేవలు అందించిన వైనం తాను ఎన్నటికీ మరువను అని, సుశిక్షిత సైనికుడిగా ఆయన పనిచేసే వైనం నిబద్ధత విశిష్ట గుణం కొత్త వారికి అందరికీ ఆదర్శనీయం అని అన్నారు.

# యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు 28,55,048

**•లక్ష్యానికి మించి నమోదు చేసుకుంటున్న యోగాభిలాషులు**

**•యోగాంధ్రకు మంచి స్పందన.. ఎం.టి.కృష్ణబాబు నివేదిక**




అమరావతి / విశాఖపట్నం (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025కి మొదటి వారంలో మంచి స్పందన వచ్చిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. నెల రోజుల పాటు సాగే యోగాంధ్ర కార్యక్రమంలో మొత్తం 2 కోట్ల మంది సమోదు లక్ష్యాన్ని నిర్ధారించారు. ఇందులో మొదటి వారంలో 26,66,666 రిజిస్ట్రేషన్లు లక్ష్యంగా పెట్టుకోగా ఈ నెల 27 వరకు లక్ష్యాన్ని మించి 28,55,048 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లక్ష్యాన్ని మించి 107 శాతం రిజిస్ట్రేషన్లు జరిగాయి. యోగాంధ్రలో భాగంగా మొత్తం 2,600 మాస్టర్‌ట్రైనర్ల శిక్షణ లక్ష్యాన్ని నిర్దేశించుకోగా ఇప్పటి వరకు 5,353 మంది మాస్టర్ ట్రైనర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు అని వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో జిల్లా యంత్రాంగాలు, వివిధసంస్థలు, ప్రజలు, సమష్టి కృషితో ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవ లక్ష్యాల్ని సాధించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో రానున్న మూడు రోజులు వర్షాలు

**• బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం... 24 గంటల్లో వాయుగుండం**



నైరుతి రుతుపవనాలు మే 28, బుధవారం మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలకు, కర్ణాటకలోని మిగిలిన ప్రాంతాలకు, తెలంగాణలోని చాలా ప్రాంతాలకు, ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాలకు, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని మిగిలిన ప్రాంతాలకు మరింత విస్తరించాయి. మంగళవారం నాటి ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో బాగా గుర్తించబడిన అల్పపీడనం బుధవారం ఉదయం 08:30 గంటలకు అదే ప్రాంతంలో కొనసాగింది. దీని అనుబంధ తుఫాను ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తులో విస్తరించి, ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపుకు వంగి ఉంటుంది. ఇది నెమ్మదిగా ఉత్తరం వైపు కదులుతూ రాబోయే 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. భారత ప్రాంతంపై దాదాపుగా 17 ఉత్తర అక్షాంశ ము వెంబడి ఉన్న గాలుల కోత లేదా షీర్ జోన్ ఇప్పుడు సగటు సముద్ర మట్టానికి 3.1 మరియు 4.5 కి.మీ మధ్య ఎత్తులో విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపు వంగి ఉంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం..

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం గురువారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 50-60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ : శుక్రవారం బీ- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40 - 50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు.. బలమైన ఈదురు గాలులు గంటకు 50 -60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

# మహానాడులో ఏఐ ద్వారా మాట్లాడిన ఎన్టీఆర్



వైజాగ్ (చైతన్యరథం): సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో తెలుగుదేశంపార్టీ ముందు వరుసలో ఉంటుందనేది మరోసారి రుజువైంది. మహానాడు వేదికపై రెండోరోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపొందించిన ఓ వీడియోను ప్రదర్శించడం ఇందుకు నిదర్శనం. కడప జిల్లాలో రెండో రోజు మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉదయం సందమూరి తారకరామారావు ఏఐ ప్రసంగాన్ని వేదికపై ప్రదర్శించారు. టీడీపీ ఆవి ర్భావం నుంచి నేటి వరకు వివిధ అంశాలు అందులో ఎన్టీఆర్ ప్రస్తావించారు. 'మహా వేడుకలా.. నింగినేలా ఏకమై పరవశించేలా.. అంగరంగ వైభవంగా మహానాడు జరుగుతున్న వేళ పదికోట్ల మంది అన్నదమ్ములకు, ఆడపడుచులకు, రైతన్న లకు, శ్రమజీవులకు.. నా పసుపు జెండాను గుండెలపై మోస్తున్న తెలుగుదేశం కార్యకర్తలకు.. హృదయపూర్వక నమస్సుమాంజలి..' అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. నేటి యువగళం, పీ4 కార్యక్రమాలను అందులో ఎన్టీఆర్ మాట్లాడినట్లుగా ప్రస్తావించారు. నా మనవడు లోకేశ్‌అంటూ ఆయన చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ వీడియోను ప్రదర్శించిన అనంతరం రూపకర్తలను చంద్రబాబునాయుడు అభినందించారు. ప్రతి ఒక్కరూ ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు.

# మెగా డీఎస్సీ వేళాయే... రోజుకు 40 వేల మందికి పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ నియమాకాలకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,53,598 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరు మొత్తం 5,77,417 వరకు దరఖాస్తులు సమర్పించారు. ఇక నిరుద్యోగులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొలువులు సొంతం చేసుకోవడానికి పోటాపోటీగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. ఎస్టీటీ, ఎస్‌ఏ, టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్ర సర్కార్ డీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌ను అధికారికంగా వెల్లడించలేదు. గతంలో తెల్పిన వివరాల మేరకు మే 30వ తేదీన హాల్ టికెట్లు జారీ చేయనున్నట్లు వెల్లడించింది. మరోవైపు జూన్ 6 నుంచి జులై 6వ తేదీ వరకు ఆన్‌లైన్ రాత పరీక్షలు ఉంటాయని విద్యాశాఖ చెప్పింది. డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ పరీక్షల నిర్వహణకు రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల్లోని అన్ని కేంద్రాల్లో కలిపి 20వేల వరకు సీటింగ్ సామర్థ్యం ఉన్నట్లు తెలుస్తుంది. రోజుకు రెండు సెషన్‌లుగా పరీక్షలు నిర్వహించనుండగా.. ఈ లెక్కన రోజుకు 40 వేల మంది వరకు పరీక్ష రాసే అవకాశం కనిపిస్తుంది. ఇదిలా ఉంటే మరోవైపు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టెట్ పరీక్ష నిర్వహిస్తామని చెప్పిన కూటమి సర్కార్.. గత టెట్ నిర్వహించి 6 నెలలు ముగిసాయని, మరోమారు టెట్ పరీక్ష నిర్వహించాలని నిరుద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# యోగా సాధనతో ఆరోగ్యం : కేఆర్ రజని



ఎచ్చెర్ల (చైతన్యరథం): యోగా సాధనతోనే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని తెలిపారు. వర్సిటీలోని యోగా, ఫిట్‌నెస్ విభాగం ఆధ్వర్యంలో యోగాంధ్ర-2025లో భాగంగా యోగా విద్యపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, వర్సిటీ ప్రిన్సిపాల్లు ఎం.అనూరాధ, ఎస్.ఉదయ భాస్కర్, సీహెచ్.రాజశేఖరరావు, ఎస్‌వో ఎస్.సామ్రాజ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.వనజ, యోగా విభాగం కోఆర్డినేటర్ కేవీఎన్ మూర్తి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కి మంత్రి వాసంశెట్టి నివాళి



కడప (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మహానటుడు, ప్రజల మనసు గెలుచుకున్న నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని, కడపలో జరుగుతున్న మహానాడు – 2025 కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "ఎన్టీఆర్ తెలుగుజాతి గర్వకారణమని, ఆయన ఆశయాలు, ప్రజల పట్ల ఆయనకున్న అభిమానం ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు ప్రేరణ. ఆయన బాటలోనే కొనసాగుతూ ప్రజలకోసం పనిచేయడమే మా లక్ష్యం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానాడుకు తరలివచ్చిన రామచంద్రపురం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడు.. రాష్ట్ర భవితకు దిశానిర్దేశం

**●ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి... ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర భవితకు మహానాడు దిశా నిర్దేశంగా మారిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. కడపలో జరిగిన మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు దేశ చరిత్రలోనే మహానాడు ఒక గొప్ప అధ్యాయంగా మిగిలిపోయేలా నిర్వహించామని తెలిపారు. స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు ఆశయాలను సీఎం చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని, వారి ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. మహానాడులో ఆమోదించిన తీర్మానాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా ఉన్నాయని చెప్పారు ముస్లిం మైనారిటీల స్థితిగతులు, వారి జీవన పరిస్థితుల మార్పునకు నందమూరి తారక రామారావు బాటలు వేస్తే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆర్థిక ప్రగతి వైపు నడిపిస్తున్నారని తెలిపారు.

**మరణం లేని మహనీయులు ఎన్టీఆర్**

ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం, బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఎన్టీఆర్ మరణం లేని మహనీయులని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు




తెలుగు జాతి ఆత్మగౌరవం, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, మాజీ సీఎం ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. యుగపురుషుడికి నివాళు లర్పించిన ప్రముఖులు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలుగు తమ్ముళ్లు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి, అన్నగారిపై అభిమానాన్ని చాటుకున్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో తారకరాముని కుటుంబ సభ్యులు, ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు. జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ వారి తాత సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మనుమడు దేవాన్ష్‌తో వచ్చి నివాళులు అర్పించారు. నందమూరి రామకృష్ణ, సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కూడా ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జయంతిని అన్ని కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించారు. రాష్ట్ర సచివాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి సీఎస్ విజయానంద్ సహా ఇతర శాఖల కార్యదర్శులు నివాళు లు అర్పించారు. అసెంబ్లీ భవనంలో ఉద్యోగులు ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు డిమాండ్ చేశారు. నంద్యాలలో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి ఫరూక్ పుష్పాంజలి ఘటించారు.

# ఆంధ్రప్రదేశ్‌ని అన్నపూర్ణగా చేసేది, చేయబోయేది టీడీపీనే

**● మహానాడులో నీటిపారుదల రంగ తీర్మానాన్ని ప్రతిపాదించిన మంత్రి నిమ్మల**



పాలకొల్లు / కడప (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకలి, దాహార్తి తీర్చడానికి ఆనాడు అన్న ఎన్టీఆర్ నుంచి నేటి మన అధినేత చంద్రబాబునాయుడు వరకు ఇరిగేషన్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మహానాడులో నీటి పారుదలకు సంబంధించి ప్రతిపాదించిన తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచభూతాలలో ఒకటైన నీటి ఆవశ్యకతను, ప్రాధాన్యతను ఆనాడే మన పార్టీ అగ్రనేతలు గమనించారన్నారు. జల వనరులు ఉన్నచోటే నాగరికతలు వెల్లి విరుస్తాయనే చారిత్రక సత్యాన్ని మన పార్టీ ఆవిర్భావ దశలోనే గుర్తించి నీటి వనరుల సద్వినియోగానికి అనేక ప్రణాళికలు రచించిందని, ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది అన్నారు. రాష్ట్రానికి ఆయువుపట్టు, జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుపై మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేసింది అన్నారు. 2014–19లో నాటి మన ప్రభుత్వం 72 శాతం పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయగా తదనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుని విధ్వంసం చేసిందన్నారు. 20 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లిపోయిందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని కరువు రహితంగా చేయాలని చంద్రబాబు లక్ష్యంగా నిర్ణయించి పనులు పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరిలో ఏటా వృధాగా పోతున్న 3000 టిఎంసిల నీటిని, రాయలసీమకు తరలించి రతనాల సీమ చేయాలనేది ముఖ్యమంత్రి లక్ష్యంగా మంత్రి రామానాయుడు వివరించారు. ఇందుకు 80 వేల కోట్లు అంచనా వ్యయంతో పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి వడివడిగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఇది పూర్తయితే రాయలసీమ పచ్చని పైర్లతో అలరారుతుందన్నారు. అలాగే పోలవరం ఎడమ కాలువ పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తవుతుందన్నారు. విశాఖ నగరానికి తాగునీరు, విశాఖ ఉక్కు వంటి తదితర అనేక పారిశ్రామిక అవసరాలకు పూర్తిస్థాయి నీటిని అందించగలుగుతామన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి అన్న ఎన్టీఆర్ నుంచి నేటి మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేసి అమలు చేసిన, చేస్తున్న ఘనత మన తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అనడంలో సందేహము లేదన్నారు. తెలుగు గంగ,హంద్రీనీవా, గాలేరు నగరి, కేసీ కెనాల్ తదితర అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల గురించి మంత్రి రామానాయుడు పేరుపేరునా వివరించారు. వాటి ప్రస్తుత పరిస్థితిని చెప్పారు. అలాగే అవి ఎప్పటికీ పూర్తి చేస్తామో కూడా ఆయన మహానాడులో ప్రకటించారు.

రాయలసీమ ప్రజలకు ఏదైనా మంచి చేశారు అంటే.. ఆ ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మంత్రి అన్నారు. రాయలసీమ ద్రోహి అంటూ ఎవరన్నా ఉన్నారంటే... రాయలసీమకు ఎవరూ చేయని అన్యాయం చేసింది ఎవరు అంటే జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని రామానాయుడు విమర్శించారు. 2014–19 మధ్యకాలంలో నాటి టీడీపీ ప్రభుత్వం మొత్తం బడ్జెట్ 7 లక్షల కోట్లు అయితే, ప్రభుత్వం ఇరిగేషన్‌కు 72,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. అదే దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం బడ్జెట్ రెట్టింపు అయి 12 లక్షల కోట్లకు పెరిగినా ఐదేళ్లలో ఇరిగేషన్ కేటాయించింది కేవలం 32 వేల కోట్లు మాత్రమేనని రామానాయుడు ఎండగట్టారు. ఈ 32వేల కోట్లు కూడా ఎక్కడ ఖర్చు పెట్టారో.. ఏం చేశారో ఎవరికి తెలియదు అని విమర్శించారు. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా మన తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు చేపట్టి ప్రారంభించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదు.. తట్టెడు మట్టి కూడా ఎక్కడ వేయలేదు. ఎక్కడి పనులు అక్కడే వదిలేసింది. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని రెండు శాతం పనులు చేసి చేతులు దులుపుకుంది. అది కూడా విధ్వంసకర పనులు చేసి ప్రాజెక్టుకి మరో వెయ్యి కోట్లు అదనపు ఖర్చుకు కారణభూతమైందని మంత్రి అన్నారు. మరి విడ్డూరం ఏంటంటే.. కరవుతాండవిస్తున్న ప్రకాశం జిల్లాను ఆ రక్త కోరల నుండి కాపాడడానికి తెలుగుదేశం ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే.. ప్రాజెక్టు పూర్తికాకుండానే జగన్మోహన్‌రెడ్డి దాన్ని పూర్తయిపోయింది అని చెప్పటం, ప్రారంభించటం, జాతికి అంకితం చేసేయటం దారుణమన్నారు. ఈ దగా, మోసం చూసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలే కాదు.. మీడియా సైతం విస్తుపోయిందన్నారు.

# కాలంతో పాటు మార్పు అనివార్యం : అశోక్‌గజపతి

**● టీడీపీని ముందుకు నడిపించే లక్షణాలు నారా లోకేష్‌లో పుష్కలంగా ఉన్నాయి**



విజయనగరం / కడప (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్‌కు టీడీపీని ముందుకు నడిపించే లక్షణాలు ఉన్నాయని తెలుగుదేశం సీనియర్ నేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు కావాలనే నారా లోకేష్‌పై 2019కు ముందు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో లోకేష్ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. లోకేష్ లీడర్‌గా నిరూపించుకున్నారని ఉద్ఘాటించారు. తెలుగుదేశంతోనే ఏపీ భవిష్యత్తు ముడిపడి ఉందని అశోక్ గజపతి రాజు వెల్లడించారు. కాలంతో పాటు మార్పు అనివార్యమని.. మానవ జీవితంతో పాటు టీడీపీలో కూడా మార్పు రావాలని సూచించారు. టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నేత నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పాటుపడ్డారని అన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ గుర్తింపు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. చంద్రబాబుతో పాటు తాము అందరం పార్టీని వైసీపీ నుంచి కాపాడామని అన్నారు. చంద్రబాబు విజనరీ ఉన్ననేత.. ఆయన పార్టీని ముందుకు నడిపారని కొనియాడారు. ఐటీలో చంద్రబాబు చాలా మార్పులు తీసుకువచ్చారని అశోక్ గజపతి రాజు ప్రశంసించారు. యువతకు ఆత్మవిశ్వాసం కల్పించారని అన్నారు. చంద్రబాబు చాలా సంక్షోభాలను కూడా ఎదుర్కొన్నారని.. విలువలను కాపాడుతూ పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యకర్తలు కూడా అనేక త్యాగాలు చేశారని ఉద్ఘాటించారు. జగన్ పాలనలో వైసీపీ నేతలకు ఎదురు నిలబడి కార్యకర్తలు ప్రాణాలు ఇచ్చారని, వారి విలువైన సమయం టీడీపీ కోసం కేటాయించారని కొనియాడారు. విలువలు, ధర్మాన్ని కూడా కాపాడుకుంటూ కార్యకర్తలను కలుపుకొని వెళ్తే పార్టీ భవిష్యత్తు బాగుంటుందని అశోక్ గజపతి రాజు అన్నారు. యువత, మహిళలు పార్టీలోకి ఎక్కువగా రావాలని... అందుకు అందరం కృషిచేయాలని అశోక్ గజపతి రాజు పిలుపునిచ్చారు. అప్పుడే పార్టీలో నూతనోత్తేజం వస్తుందని చెప్పుకొచ్చారు.

# పులివెందులలో విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ బ్యాచ్

పులివెందుల (చైతన్యరథం) కడప జిల్లాలో ఓ వైపు టీడీపీ మహానాడు అంగరంగ వైభవంగా జరుగుతున్న వేళ వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. దీంతో పులివెందుల్లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మహానాడు సందర్భంగా పులివెందులలో టీడీపీ శ్రేణులు పార్టీ జెండాలు, బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వైసీపీ శ్రేణులు తమ అక్కసును బయటపెట్టారు. పులివెందులలో తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన తెలుగుదేశం మహానాడు జెండాలను, బ్యానర్లను వైసీపీ శ్రేణులు పీకేశారు. అయితే టీడీపీ శ్రేణుల మాత్రం ఎలాంటి గొడవలకు పోకుండా.. వైసీపీ తీసివేసిన జెండాలను, బ్యానర్లను తిరిగి కట్టుకున్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతి, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

**●విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమం**



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలవటమే కాకుండా తెలుగు వారి చరిత్ర, తెలుగు భాష సంస్కృతికి పునర్వైభవం కలిగించి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని జాతీయస్థాయిలో వినిపించిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ 102 జయంతి కార్యక్రమాన్ని విజయవాడలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్‌కు ఇష్టమైన పలురకాల పిండి వంటలను సిద్ధం చేసి ఎన్టీఆర్‌కి అర్పించి ఆయనపై ఉన్న ప్రేమను వారు చాటుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... తెలుగు చిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా ఎదిగిన ఎన్టీఆర్ అశేష ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. చిత్రసీమలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా ఎన్టీఆర్ ను నిజమైన హీరోగా గుర్తించి తెలుగు రాష్ట్రం పాలన పగ్గాలను అప్పగించారన్నారు. ప్రజలకి బహుముఖమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి యుగపురుషుడిగా నిలిచాడని కొనియాడారు. సంక్షేమ పథకాలను పటిష్టం చేసి చిరకాలం కొనసాగేలా జాతీయ స్థాయిలో ఆదర్శవంతమైన పాలకుడిగా చరిత్రలో నిలిపోయాడన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీను నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి ఉషారాణి, తెలుగుదేశం సీనియర్ నాయకులు తూమాటి ప్రేమనాథ్, నరసింహాచౌదరి, మాజీ విజయవాడ అర్బన్ ప్రచార కార్యదర్శి కిలారి చంద్రశేఖర్, టీడీపీ ఎస్సీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్, మైనార్టీ నాయకులు ఎం.డి. ఇర్ఫాన్, మీర్జా అబీద్ హుస్సెన్, టిడిపి వేసపోగు భాస్కరరావు, దేవరపల్లి ఆంజనేయులు, పామర్తి కిషోర్ బాబు, పట్నాల హరిబాబు తెలుగు మహిళ నేతలు చెరుకూరి మాధవి, కొనసాని నాగమణి, మాదల చిన్న తల్లి, చిట్టా నిర్మల, సూర్యకుమారిలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలి : ధూళిపాళ్ల నరేంద్ర

పొన్నూరు / కడప (చైతన్యరథం): కడప మహానాడు వేదికపై ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వేదికపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర లోకేశ్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని ప్రతిపాదించారు. దీనిపై గుంటూరు జిల్లా స్థాయిలో జరిగిన మినీ మహానాడులో తీర్మానం చేసినట్లు చంద్రబాబు దృష్టికి ధూళిపాళ్ల తీసుకెళ్లారు. అందరూ కోరుకుంటున్న విధంగా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని చంద్రబాబును ఈ సందర్భంగా కోరడం గమనార్హం. ఆరు శాసనాలను అదే విధంగా వాటి అమలు చేసే ప్రక్రియలో మంత్రి లోకేశ్ పాత్ర పార్టీలో ఉండాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. దీనిపై గుంటూరు జిల్లా స్థాయిలో జరిగిన మినీ మహానాడులో తీర్మానం చేసినట్లు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాం. మంత్రి నారా లోకేశ్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కోరారు.



# పేదల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ




నర్సీపట్నం (చైతన్యరథం): పేదల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలన్నదే పార్టీ నినాదమన్నారు. నర్సీపట్నం క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఎన్టీరామారావు జయంతిని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఎన్టీరామారావు రాష్ట్రాభివృద్ధి కోసం 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించారని తెలిపారు. పేదలకు కిలో రూ.2 బియ్యం పథకం, తండ్రి ఆస్తిలో కూతురికి ఆస్తి హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్‌లాంటి మహానటుడు దేశంలోని ఏ సినిమా పరిశ్రమలో లేరని అన్నారు.

# మహానాడు వేదికగా ప్రజా నాయకుడ్ని ఎన్నుకున్నాం

**● టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఎన్నికపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

గుడివాడ /కడప (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలందరూ అభిమానించే మనందరి సీఎం చంద్రబాబునాయుడుని టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. మహానాడు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికైన అనంతరం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. మహానాడు ప్రాంగణం నుండి ఎమ్మెల్యే రాము తన సందేశాన్ని గుడివాడ నియోజకవర్గ ప్రజలకు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రజలందరి నాయకుడు చంద్రబాబును టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. మనందరి నాయకుడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజల మంచి కోసం ప్రజా ప్రతినిధులందరం మరింత ఉత్సాహంగా



పనిచేస్తామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రాష్ట్రంలోని టీడీపీ కార్యకర్తల గర్జన కడప మహానాడులో స్పష్టంగా కనిపించిందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఇక రాష్ట్రానికి అన్నీ మంచి రోజులేనని, రాష్ట్ర అభివృద్ధితో పాటు నూతన గుడివాడ రూపకల్పన కోసం నా ఆకాంక్షలన్నీ అతి త్వరలో నెరవేరతాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాముతో కలిసి పలువురు ప్రజాప్రతినిధులు టిడిపి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ‘తెలుగుజాతి విశ్వఖ్యాతి’ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన నక్కా ఆనందబాబు



కడప (చైతన్యరథం): మహానాడులో తెలుగుజాతి – విశ్వఖ్యాతి తీర్మానాన్ని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు ప్రవేశపెట్టగా నన్నూరి నర్సిరెడ్డి బలపరిచారు. తెలుగుజాతి విశ్వఖ్యాతి అనేది చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించిందని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. టీడీపీ ఎన్నారై విభాగం అనేక రాష్ట్రాల్లో విస్తరించి తెలుగుజాతి విశ్వఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు వెల్లడించారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా తెలుగుజాతి కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో అంచెలంచెలుగా ఎదిగేలా నారా లోకేశ్ అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో నారా లోకేశ్ ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగా అభివృద్ధి చేస్తారని దానికి మనమందరం కృషి చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. సమాజంలో ఉన్నటువంటి విద్యా వ్యవస్థల్లో సమూల మార్పులు తీసుకొచ్చి సాంకేతిక రంగాల్ని, ఐటీ రంగాల్ని మంత్రి లోకేశ్ అభివృద్ధి చేసారని కీర్తించారు. ఇంజినీరింగ్ కాలేజీలు ప్రవేశపెట్టి ఐటీకి, టెక్నాలజీకి, సాఫ్ట్‌వేర్ రంగాలకు బాటలు వేశారని గుర్తు చేశారు. అప్పట్లో రాజకీయం అంటే సామాన్యుడికి అందుబాటులో లేకుండా కొంత మందికి మాత్రమే న్యాయం చేసేలా ఉన్న రోజులు నుంచి ఎన్టీఆర్ పార్టీని స్థాపించి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయాన్ని అందించారని గుర్తు చేసారు. తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలాన్ని, బలగాన్ని నమ్ముకుని ముందుకెళుతోందని టీడీపీ నేత నరిసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ పురవీధుల్లో తగ్గుతున్న తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని ఆయన అన్నారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపారని రాష్ట్రంలో నెలకొన్న చీకట్లను తరిమికొట్టి, బడుగు, బలహీన వర్గాల తరపున నిలబడ్డారని వెల్లడించారు.చంద్రబాబు చొరవతో ఐటీ, అంతర్జాతీయ సంస్థలు, జాతీయ సంస్థలు ఉమ్మడి ఏపీకి, తెలుగు రాష్ట్రాలకు వచ్చాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి నడకలు నేర్పిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ముక్తకంఠంతో వివరించారు.

## కార్యకర్తల సంక్షేమానికి నావంతు సహకారం అందించడం ఎంతో తృప్తినిచ్చింది

**●పార్టీ విరాళంగా అధినేత చంద్రబాబునాయుడికి రూ.25లక్షలు అందజేత**



చిలకలూరిపేట / కడప (చైతన్యరథం): “తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యుడిగా, ప్రజాప్రతినిధిగా, మాజీమంత్రిగా పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాలకు చేయూతగా నిలిచాను. అధినేత చంద్రబాబునాయుడి పిలుపునకు స్పందించి, మహానాడు వేదికపై స్వయంగా ఆయనకు రూ. 25లక్షల విరాళం అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. కార్యకర్తల యోగక్షేమాల గురించి తపన పడే నాయకుడు మనకు, మనపార్టీకి సారథిగా ఉండటం మనందరి అదృష్టమనే చెప్పాలి. చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న లోకేశ్ బాబు సేవల్ని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. లోకేశ్ ఆలోచనల నుంచి పుట్టిన 'కార్యకర్తే అధినేత' అన్న సరికొత్త నినాదం తెలుగుదేశం పార్టీకి కచ్చితంగా కొత్త శక్తియుక్తులు అందిస్తుంది. పార్టీ మనుగడతో పాటు, ఉజ్వల భవిష్యత్ కోసం యువశక్తిని ప్రోత్సహిస్తూనే, అనుభవానికి పెద్దపీటవేసి, పెద్దలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్న లోకేశ్ నిర్ణయం నిజంగా పార్టీకి, ప్రభుత్వానికి సత్ఫలితాలు ఇస్తుంది. విరాళం అందించిన నాయకులతో చంద్రబాబు ప్రత్యేకంగా విందు సమావేశం నిర్వహించి, ప్రతిఒక్కరినీ ప్రత్యేకంగా పేరుపేరునా అభినందించారు” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహానాడు చివరిరోజున కడపలో జరిగే భారీ బహిరంగసభకు నియోజకవర్గంనుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లేలా రాజంపేట నాయకులు అన్నిచర్యలు తీసుకోవాలని వారికి సూచించడం జరిగింది. మంగళవారం మహానాడు ముగిసిన అనంతరం జనసమీకరణపై రాజంపేట టీడీపీ నాయకులతో చర్చించడం జరిగింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జగన్మోహన్ రాజుతో కలిసి గ్రామ.. మండలస్థాయి నుంచి జరగాల్సిన జనసమీకరణపై పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేయడం జరిగింది. ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్లేలా వారిని కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం చేయాలని సూచించారు. సభకు వెళ్లినవారు క్షేమంగా తిరిగి గమ్యస్థానాలకు చేరేవరకు వారికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.




# మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా ఫ్లెక్సీలు

## వాటి వద్ద ఫోటోలు దిగిన టీడీపీ నేతలు, అభిమానులు

కడప, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా కడపలో జరుగుతున్న మహానాడులో ఉదయగిరి టీడీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వినూత్న రీతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీతారాంపురం మండలం యువ నాయకుడు చింతల శ్రీనివాసులు వింజమూరు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి, గంట అశోక్, దిది శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రాష్ట్రం, జిల్లా నాయకులతో ఫోటోలను ప్రత్యేకంగా అమర్చి, మహానాడుకు వచ్చే టీడీపీ శ్రేణులకు స్వాగతం సుమాంజలి అంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్లెక్సీల వద్ద నాయకులు వెళ్లి ఫోటోలు తీసుకున్నారు. బుధవారం మహానాడు ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అతిరథ మహారధులు టీడీపీ నేతలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# పసుపు పండుగ వేళ ..టీడీపీకి రూ. 5 లక్షల విరాళం

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులను అభినందించిన పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు

దర్శి, (చైతన్యరథం): కడపలో జరుగుతున్న మహానాడు పండుగ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ దంపతులు బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి - లలిత్ సాగర్ లను చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అయిన తెలుగుదేశం పార్టీ నిర్వహణకు తన వంతు చిన్నపాటి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఇదిలావుండగా మహానాడులో రెండవ రోజు బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో కలిసి దర్శి నియోజకవర్గ టీడీపీ నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దర్శి నుండి వెళ్లిన పార్టీ నాయకులు, మహిళలతో కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. వసతులు, భోజన ఏర్పాట్లపై సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరుల ప్రసంగాల స్ఫూర్తిని కొనసాగిస్తూ దర్శి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేయాలని డాక్టర్ లక్ష్మి కోరారు. కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ తానికొండ శ్రీనివాసరావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# అన్న ఎన్టీఆర్‌కు నివాళులర్పించి..

## కడప మహానాడుకు బయలుదేరిన దర్శి తెలుగు తమ్ముళ్ళు

దర్శి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు సందర్భంగా దర్శి గడియార స్తంభం సెంటర్‌లో ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి దర్శితెలుగు తమ్ముళ్లు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి వాసు నారపు శెట్టి మధు. జూపల్లి కోటేశ్వరరావు. గుర్రం ప్రసాదు. తలారి కోటయ్య. పసుపులేటి దత్తు. జిసి అనిల్. దాసరి ఏడుకొండలు. ఉల్లి బాబు. ఊరుబిండి మద్దిలేటి. బేల శ్రీను. మాడపాకుల. మోహన్. జెమినీ నాగేశ్వరరావు. మేడిశెట్టి నారాయణ. ఆకుమూరి కోటయ్య. నారాయణ వెంకటేశ్వర్లు పవను ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



102వ జయంతి సందర్భంగా కనిగిరిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ శ్రేణులు



నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో పలువురు నేతలు, అధికారులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి జాయింట్ కలెక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



కడప మహానాడు వేదిక మీద ప్రముఖులతో కలిసి వేదిక పంచుకున్న ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు

## పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాల్సిన ఆవశ్యకతను చాటి చెప్పిన

# మానవతామూర్తి ఎన్టీఆర్

## జయంతి వేడుకల్లో టీడీపీ నేత చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి

కోవూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి సందర్భంగా కోవూరులోని చేజర్ల వేంకటేశ్వరరెడ్డి కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా ఎవరూ సాధించలేనన్ని విజయాలు సాధించారన్నారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందారన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారన్నారు. రాజకీయాలకు కొత్త అయినప్పటికీ 40 సంవత్సరాల క్రితం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, నేడు దేశం అంతా అమలవుతున్నాయంటే, అది ఎన్టీఆర్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. నేడు ప్రపంచ దేశాలు మాటడుతున్న ఆహారభద్రత ఆవశ్యకతను1982 లోనే గుర్తించిన మొట్టమొదటి నాయకుడు ఎన్టీఆర్. 1983 వరకూ వరి అన్నం అనేది కొన్ని వర్గాలకు, కొన్ని ప్రాంతాలకు పరిమితమైన రోజుల్లో రూ 2 కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాని ఆకలి తీర్చిన మహోన్నతుడన్నారు. పేదవారి కోసం దేశంలోనే



ప్రప్రథమంగా పక్కా ఇల్లు కట్టించారన్నారు. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో క్యాపిటేషన్ ఫీజు విధానాన్ని రద్దు చేసి ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టి పేదవారు కూడా ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యే అవకాశం కల్పించారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. తమిళనాడుకు త్రాగునీరు ఇచ్చే పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్పులు చేసి, తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా సోమశిల ప్రాజెక్టును విస్తరించి, కండలేరు డ్యాం నిర్మించి నెల్లూరు జిల్లాల్లో 2.5 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించిన రైతు బాంధవుడు ఎన్టీఆర్ అని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పంతంగి రాము, కలికి సత్యనారాయణ రెడ్డి,ఇంటూరి విజయ్ కుమార్,ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి,కుక్కటి గోపాల్, దువ్వూరు రంగారెడ్డి,%ం౧% మహ్మద్, గోగ్రిపాటి నరసింహరావు, వేమయ్య,వేణుగోపాల్, పూల రాంబాబు, సోనగిరి బాబు, కలీల్, నారాయణ, కాకి భగవాన్,పుల్లూరు మధన్ మోహన్, తాళ్ళపాక లక్ష్మయ్య, చల్లా మురళి తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

### అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో భారీగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

అనంతపురం, (చైతన్యరథం): అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడని తెలుగుజాతి



ఉన్నంతవరకు ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు దశాదిశ నిర్దేశించిందని అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత ప్రజాభిమానం చొరగొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు సరిపూటి సూర్యనారాయణ, టీడీపీ యువనాయకులు సుందర్, బోయపాటి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, క్లస్టర్ ఇన్చార్జులు గోపాల్ గౌడ్, వన్నూరప్ప, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టీడీపీ నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకుల భక్తవత్సలం నాయుడు, రూపనుగుడి రవి రాయల్, హేమంత్ గౌడ్, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, బోయపాటి బాలప్ప, మనోహర్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్ నాయుడు, రామకృష్ణ, డాక్టర్ హరి, జయరాం నాయక్, శ్రీదేవి, డిష్ గోపాల్, ఎన్బికె నారాయణస్వామి, డిష్ గోపాల్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అధినేతకు అభినందనలు

### టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రకాశం జిల్లా నేతల శనభాకాంక్షలు

కడప, (చైతన్యరథం): మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ప్రకాశం జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రబాబు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఇది నాంది పలుకుతుందని ఇది తెలుగు వారికి అందరికీ గర్వకారణం అని తెలిపారు. దేశాభివృద్ధిలో విశిష్ట పాత్ర పోషించిన నారా చంద్రబాబు నాయుడు మళ్లీ పార్టీకి నాయకత్వం వహించడం అందరికీ అమితమయిన ఆనందమని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిపథంలో దూసుకుపోతుందని తెలియజేశారు.

# మహానాడు జనానికి గువ్వల చెరువులో భోజన ఏర్పాట్లు





### స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి మండిపల్లి



గువ్వలచెరువు, (చైతన్యరథం): మహానాడు కార్యక్రమానికి విచ్చేయనున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు భోజన సదుపాయం కోసం వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురువారం 3వ రోజు కడప గడపలో జరగబోయే పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి వేలాదిగా విచ్చేయనున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానుల సౌకర్యం కోసం వంట పనుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. పనులను ఆయన స్వయంగా పరిశీలించి వెళ్తున్నారు.



# మహానాడు పారిశుద్ధ్యంపై దృష్టి

### పరిశీలించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి

కడప, (చైతన్యరథం): కడపలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు - 2025 కార్యక్రమం సజావుగా సాగేందుకు పారిశుద్ధ్య పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభ ప్రాంగణాన్ని సందర్శించి, పారిశుద్ధ్య పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మహానాడు వంటి భారీ కార్యక్రమం కడపలో జరుగుతున్న సందర్భంలో, ప్రతి విభాగం బాధ్యతగా పనిచేస్తోందని, పారిశుద్ధ్య పరంగా ఎలాంటి లోపాలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పసుపు పండుగ సాక్షిగా ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు

### మహానాడు వేదికపైనే శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
### తరలివచ్చిన వేలాది మంది అభిమానులు, శ్రీరామ్ ద్వారా స్వీట్ తినిపించిన సీఎం, మంత్రులు,
### సహచర ఎమ్మెల్యేలు అభిమానుల శుభాకాంక్షల వెల్లువ

*కలిసి రావడం అంటే ఇదేనేమో.. ఓ పక్క పసుపు పండుగ తెలుగుదేశం పార్టీ మహానాడు, కట్టెదురుగా సాక్షాత్తు పార్టీ అధినేత చంద్రబాబు, కేంద్ర రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ ప్రముఖులు, తండోపతండాలుగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల మధ్య రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పుట్టిన రోజు సంబరాలు మహానాడు సంరంభంలో భాగమయ్యాయి.*



కడప, (చైతన్యరథం): కడప గడపలో అనంత ఆడబిడ్డ.. పరిటాల వారికోడలు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కడపలో మహానాడు జరుగుతున్న నేపథ్యంలో ఆమె రెండు రోజులుగా అక్కడే ఉంటున్నారు. బుధవారం ఎమ్మెల్యే సునీత జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో తరలివచ్చిన అభిమానుల మధ్య జరిగాయి. ముందుగా ఉదయం ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే



సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఉదయం 7.30 గంటల నుంచి 9.30వరకు విడిది కేంద్రం వద్ద అభిమానుల తాకిడి కనిపించింది. అనంతపురం జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పరిటాల అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఊహించని స్థాయిలో అభిమానులు రావడంతో కాసేపు అదుపు చేయలేని పరిస్థితి వచ్చింది. ఎమ్మెల్యే సునీతను కలిసేందుకు పోటీ పడ్డారు. ఆ తర్వాత మహానాడు వేదిక పై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే సునీత సీఎం ఆశీస్సులు తీసుకున్నారు. స్వీట్ తీసుకుని పరిటాల శ్రీరామ్ చేతుల మీద ఎమ్మెల్యే సునీతకు తినిపించారు. ఈ సన్నివేశాన్ని చూసిన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు కేకలు వేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. ఆయన ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికగానే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, టీడీపీ అధ్యక్షులు పల్లా, రాష్ట్ర మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆనం, భరత్, అచ్చెన్నాయుడు సచహర ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున కలిసి ఎమ్మెల్యే సునీతకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంత మంది మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా



ఆనందంగా ఉందన్నారు. ఇంత పెద్ద కుటుంబాన్ని నాకు అందించిన తన భర్త పరిటాల రవీంద్రకు సునీత కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



# రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

## వరి క్వింటాలుకు రూ.2,369లు - వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపు



కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2,369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు.

ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్పీ కోసం రూ.2.7 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ.328; సజ్జలు రూ.150; రాగులు రూ.596, మొక్కజొన్న రూ.175, కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400, వేరుశెనగ రూ.480, పొద్దుతిరుగుడు రూ.441, సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

### బద్వేల్ - నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి ఆమోదం

మరోవైపు, ఏపీలోని బద్వేల్ - నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కిలోమీటర్ల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్ కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

# మణిపూర్‌లో బీజేపీ పాలనకు రంగంసిద్ధం

## - పావులు కదుపుతున్న అగ్రనేతలు



రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్‌లో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. కొత్త సర్కార్ ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ నేత రాధేశ్యామ్ సింగ్ తెలిపారు. అయితే తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసిన తర్వాత రాధేశ్యామ్ మాట్లాడారు. "ప్రజల కోరిక మేరకు ప్రజాదరణ పొందిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 44 మంది ఎమ్మెల్యేలు అంగీకరించారని వెల్లడించారు. ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ విషయాన్ని గవర్నర్‌కు తెలియజేశామని తెలిపారు. రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యలకు సాధ్యమైన పరిష్కారాలను కూడా చర్చించామన్నారు. ఎమ్మెల్యేలు తమ వైఖరిని వివరించడానికి గవర్నర్‌ను కలిశారని తుది నిర్ణయం కేంద్ర నాయకత్వం తీసుకుంటుందని రాధేశ్యామ్ తెలిపారు.

ప్రజా ప్రయోజనాల మేరకు గవర్నర్ నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు బీజేపీ నేత రాధేశ్యామ్ చెప్పారు. ఆ 44 మంది ఎమ్మెల్యేలను మణిపూర్ అసెంబ్లీ స్పీకర్ సత్యబ్రత కలిశారని, కొత్త ప్రభుత్వ ఏర్పాటును ఎవరూ వ్యతిరేకించలేదని వెల్లడించారు. జాతుల మధ్య ఘర్షణలతో సీఎం బీరెన్ సింగ్ ఫిబ్రవరిలో రాజీనామా చేయడంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. మణిపూర్ అసెంబ్లీలో 60 మంది సభ్యులు ఉన్నారు. అందులో ఒక స్థానం ఖాళీగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో 44 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో 37 మంది కమలం పార్టీకి చెందినవారు. మరోవైపు, మే 2023లో జరిగిన రెండు వర్గాల మధ్య జరిగిన హింసలో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# నలుగురు హైకోర్టు చీఫ్‌ల బదిలీలు?

## - సిఫార్సు చేసిన కొలీజియం

దేశంలోని నాలుగు హైకోర్టుల చీఫ్ జస్టిస్‌ల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. రాజస్థాన్, త్రిపుర, ఝార్ఖండ్, చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు స్థానచలనం కల్పించాలని కేంద్రానికి ప్రతిపాదనలను పంపింది. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అధ్యక్షతన గత 26న జరిగిన సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలు చేశారు.

జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను రాజస్థాన్ నుంచి చెన్నై హైకోర్టుకు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను త్రిపుర నుంచి తెలంగాణకు హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు ఝార్ఖండ్ నుంచి త్రిపుర హైకోర్టుకు, జస్టిస్? కేఆర్ శ్రీరామ్ మద్రాస్ నుంచి రాజస్థాన్ హైకోర్టుకు, తెలంగాణ సీజే తడకమల్ల వినోద్ కుమార్‌ను మద్రాస్ సీజేగా బదిలీ చేయాలని కొలీజియం ప్రతిపాదనలు చేసింది.

జస్టిస్ టి.వినోద్ కుమార్ నవంబర్ 17, 1964లో జన్మించారు. తన ప్రాథమిక విద్యను నల్గొండ జిల్లా సూర్యాపేటలో పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2015లో ఇన్‌కమ్‌ట్యాక్స్ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్, 2016లో వాణిజ్య పన్ను స్టాండింగ్ కౌన్సిల్‌లో పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ఆగష్టు 26, 2019న ప్రమాణ స్వీకారం చేశారు.



అలాగే, తెలంగాణకు సీజేగా బదిలీకి సిఫార్సు చేసిన అపరేష్ కుమార్ సింగ్ ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. ఆ తర్వాత 10ఏళ్ల పాటు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. ఆ తర్వాత వివిధ హోదాల్లో పనిచేసిన సింగ్ 2023 ఏప్రిల్‌లో త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు కొలీజియం పంపిన సిఫార్సులను కేంద్రం ఆమోదించాల్సి ఉంటుంది. అనంతరం ఈ బదిలీలకు గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది.

# ఇరాన్‌లో ముగ్గురు భారత యువకుల కిడ్నాప్

## ఫిర్యాదు చేసిన బంధువులు, రంగంలోకి దిగిన దౌత్యకార్యాలయం



ఇరాన్‌కు వెళ్లిన ముగ్గురు భారత యువకులు అదృశ్యమయినట్లు అక్కడి భారతదౌత్య కార్యాలయం పేర్కొంది. తప్పిపోయిన భారతపౌరుల ఆచూకీ కనుగొనాలని టెహ్రాన్‌లోని అధికారులను కోరింది. తప్పిపోయిన వారిని పంజాబ్‌కు చెందిన సంప్రీత్, అమృత్‌పాల్, జస్పాల్‌గా పేర్కొంది. ఇటీవల మరో ఇద్దరు యువకులతో ఇరాన్‌కు వెళ్లిన తన కుమారుడు కొద్ది రోజులుగా తమకు అందుబాటు లోకి రావట్లేదని.. వారి సమాచారం తెలియట్లేదని సంప్రీత్ తల్లి పంజాబ్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఏజెంట్ల సహాయంతో వారు ఢిల్లీ మీదుగా డంకీ రూట్లో ఉద్యోగాల కోసం ఆస్ట్రేలియాకు బయల్దేరారని, వారిని తీసుకువెళ్లిన ఏజెంట్లు తాత్కాలికంగా బస చేద్దామని నమ్మించి ఈ నెల 11వ తేదీన వారిని ఇరాన్ తీసుకెళ్లి అక్కడ కిడ్నాప్ చేశారని ఆమె ఆరోపించారు. విడుదల చేయాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అధికారులకు తెలియజేశారు. వారిని తాళ్లతో కట్టేసి ఉన్న ఫొటోలు తమకు పంపారని, ఒంటిపై గాయాలు కూడా ఉన్నాయని వాపోయారు. వీలయినంత త్వరగా తమ వారిని విడిపించాలని యువకుల కుటుంబాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. దీంతో పంజాబ్ ప్రభుత్వం ఈ విషయాన్ని ఇరాన్లోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో రాయబార కార్యాలయం ఈ విషయంలో ఇరాన్ అధి కారుల సహాయం కోరింది. అదృశ్యమైన భారతీయులను తక్షణమే గుర్తించాలని, వారి భద్రతను నిర్ధారించాలని అభ్యర్థించింది.

## సెప్టిక్ ట్యాంకులో బంగారం కోసం గాలింపు

# ఊపిరాడక నలుగురి కూలీల మృతి

## ఆభరణాల షాపు యజమాని, కాంట్రాక్టర్లపై చర్యలు



సెప్టిక్ ట్యాంక్‌లో పేరుకుపోయిన బంగారం మడ్డిని తీసుకురావడానికి అందులోకి వెళ్లి నలుగురు కూలీలు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన రాజస్థాన్లోని జైపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్‌లోని ఒక జ్యువెలరీ షాపు యజమాని వికాస్ మెహతా బంగారం వెండిని తమ సిబ్బంది ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో అందులో కొంత మొత్తం సెప్టిక్ ట్యాంక్లో పేరుకుపోయినట్లు గుర్తించారు. వాటిని బయటకు తీయాలని సోమవారం అతడు ఎనిమిది మంది కూలీలను అడగగా మొదట వారు నిరాకరించారు. బంగారు రజను తీసుకువస్తే అదనంగా డబ్బులు ఇస్తామని షాపు యజమాని ఆశ చూపడంతో చివరికి అంగీకరించారు. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగేటప్పుడు వారు ఎటువంటి భద్రతా పరికరాలు తీసుకెళ్లకపోవడంతో.. గాలింపు సమయంలో ఊపిరాడక ఎనిమిది మంది కార్మికులు స్పృహ కోల్పోయారు. వారిని బయటకు తీయగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ పాల్, సంజీవ్ పాల్, హిమాంగ్షు సింగ్, అర్పిత్ యాదవ్ అనే నలుగురు కూలీలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎటువంటి భద్రతా చర్యలు లేకుండా భూగర్భ సెప్టిక్ ట్యాంక్‌కు కార్మికులను పంపడంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అందులో నిజంగానే బంగారు రజను ఉందా అనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆభరణాల షాపు యజమాని, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ స్పందిస్తూ.. సెప్టిక్ ట్యాంకులలోకి దిగి పారిశుధ్య కార్మికులు మరణిస్తున్న ఘటనలు రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్నాయని అన్నారు. వాటిని శుభ్రపరిచేందుకు యంత్రాలను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. చర్యలు మాత్రం తీసుకోవట్లేదని విమర్శించారు. పారిశుధ్య కార్మికుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# ఆ ఎయిర్‌పోర్టులో చివరి విమానాన్నీ ధ్వంసం చేశాం

## హూతీలపై ఇజ్రాయెల్ ప్రతిదాడులు



యెమెన్‌లోని హూతీల రెబల్స్ ఆధీనంలోని సనా ఎయిర్ పోర్టుపై ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు విరుచుకుపడ్డాయి. అక్కడ ఉన్న విమానాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. మంగళవారం హూతీ రెబల్స్ ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై రెండు క్షిపణులతో దాడులు చేశారు. దీంతో టెల్ అవీవ్ ప్రతీకార దాడులు చేపట్టింది. "మా ఎయిర్ ఫోర్స్ జెట్లు సనా ఎయిర్ పోర్టులోని హూతీ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేశాయి. వారికి ఉన్న చివరి విమానాన్నీ ధ్వంసం చేశాయి. ఇది వారికి స్పష్టమైన సందేశంతోపాటు.. మా పాలసీ ఏమాత్రం మారలేదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఇజ్రాయెల్‌పై ఎవరైతే దాడులు చేస్తారో వారు భారీ మూల్యం చెల్లించాల్సిందే" అని పేర్కొన్నారు.

మరోవైపు హూతీ రెబల్స్ ఆధ్వర్యంలో మీడియా సంస్థలు కూడా సనా విమానాశ్రయంపై దాడులను ధ్రువీకరించాయి. ఈ ఏడాది మేనెలలో హూతీ రెబల్స్ ప్రయోగించిన క్షిపణులు బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పడ్డాయి. దీంతో నాడు కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. యెమెన్‌లోని హూతీ రెబల్స్ పాలస్తీనాలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. దీనికితోడు ఈ బృందం ఎర్ర సముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో.. అమెరికా సంకీర్ణ దళాలు కూడా యెమెన్‌ను లక్ష్యంగా చేసుకొన్నాయి. గత నెల చివర్లో ఆఫ్రికానుంచి వచ్చిన అక్రమ వలసదారులతో నిండిన యెమెన్ కారాగారంపై అమెరికా జరిపిన దాడిలో 68మంది మరణించారని, మరో 47మంది గాయపడ్డారని హూతీ తిరుగుబాటుదారులు వెల్లడించారు. హూతీ తిరుగుబాటుదారుల ప్రాబల్యమున్న సాదా గవర్నరేటులో ఈ దాడి జరిగింది. ఈ కారాగారంలో బందీలంతా ఇథియోపియా తదితర ఆఫ్రికా దేశాలనుంచి సౌదీ అరేబియాకు అక్రమంగా వలసవెళ్తూ పట్టుబడ్డవారే.

# 'బ్రోమాన్స్' ముగిసిందా!?

## - ట్రంప్ ప్రభుత్వంపై మస్క్ వ్యతిరేక గళం




అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తన విజయానికి సంపూర్ణ మద్దతు అందించిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పాలకవర్గంలో కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ శాఖ సారథిగా నియమించి ప్రత్యేక అధికారాలు కల్పించారు. కాగా.. ట్రంప్ ప్రభుత్వం ఇటీవల ఓ బిల్లుకు రూపకల్పన చేసింది. దీనిపై మస్క్ స్పందిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల... ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు అది గండి కొడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి డోజ్ తీసుకున్న చర్యలు ఈ నిర్ణయంతో వృథా అవుతాయని మస్క్ నిరాశ వ్యక్తం చేశారు. దీంతో వీరి మధ్య ఉన్న 'బ్రోమాన్స్' ముగిసిందా? అని పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే జూన్ 1న ప్రసారం కానున్న ఓ ఇంటర్వ్యూలో మస్క్ మాట్లాడిన అంశాలపై పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉంది. తాజాగా ట్రంప్ యంత్రాంగం రూపొందించిన బిల్లువల్ల దేశంలో ద్రవ్యలోటు పెరుగుతుంది. అయితే ఎన్నికల సమయంలో ట్రంప్ దేశంలో ద్రవ్యలోటును తగ్గిస్తానని ప్రజలకు హామీ ఇచ్చి.. ఇప్పుడు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడంపై అమెరికాలోని మదుపరులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఎలాన్ మస్క్ ఈ బిల్లుపై నిరాసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టాక మస్క్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ శాఖ సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, ప్రభుత్వశాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం పని. ప్రభుత్వ ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఇది అనేకమంది ప్రభుత్వోద్యోగుల తొలగింపునకు అమెరికా ప్రభుత్వానికి సూచనలు చేసింది. దీంతో ప్రభుత్వంలో మస్క్ జోక్యం ఎక్కువగా ఉంటుందనే విమర్శలు తలెత్తినప్పటికీ ట్రంప్ వాటిని ఖండిస్తూ వచ్చారు.

## ద్వైపాక్షిక.. త్రైపాక్షిక..

# ఏ చర్చలకైనా సిద్ధమే: జెలెన్ స్కీ



రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో పుతిన్ సేనలు విరుచుకుపడుతున్నాయి. ఉక్రెయిన్ ఈశాన్య సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. ఈ నేపథ్యంలో రష్యా దండయాత్రను ఆపడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా కీలక ప్రతిపాదన చేశారు. "ద్వైపాక్షిక చర్చలకు పుతిన్‌కు ఇష్టం లేకపోతే.. త్రైపాక్షిక చర్చలైనా ఫర్వాలేదు. ఏ తరహా సమావేశానికి అయినా నేను సిద్ధమే" అని జెలెన్ స్కీ ప్రతిపాదించారు. తనతోపాటు పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి చర్చల్లో పాల్గొనాలనే ఉద్దేశంలో ఆయన పిలుపునిచ్చారు. అలాగే శాంతి ఒప్పందానికి రాకుండా ముందుకు వెళ్తున్న రష్యాపై అమెరికా ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

పుతిన్ దూకుడుపై అమెరికా అధ్యక్షుడు అసహనం వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన నిప్పుతో ఆడుకుంటున్నారని అన్నారు. "ఇక్కడ నేను లేకుండా ఉండిఉంటే రష్యాకు చాలా చెడు జరిగి ఉండేది. చాలా చాలా నష్టం జరిగి ఉండేది. ఈ విషయాన్ని పుతిన్ తెలుసుకోవడం లేదు" అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసిన సంగతి తెలిసిందే. దానిపై కూడా ట్రంప్ తీవ్రంగా స్పందించారు.

"పుతిన్‌తో నాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ కొన్నిసార్లు ఆయనకు ఏం అవుతుందో అర్థం కావట్లేదు. పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. అవసరం లేకపోయినా చాలా మందిని చంపేస్తున్నారు. ఇక్కడ నేను కేవలం సైనికుల గురించే మాట్లాడట్లేదు. కారణం లేకపోయినా ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన ఉక్రెయిన్‌లో కొంత భూభాగాన్ని కాదు.. ఆ దేశం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఆయన దృష్టిలో అది సరైనదే కావొచ్చు. కానీ, అది రష్యా పతనానికే దారితీస్తుంది" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా, ఉక్రెయిన్లు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని కొన్నిరోజుల క్రితం ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆయన ప్రకటనకు తగ్గట్టుగా అడుగులు పడలేదు. దాంతో ట్రంప్ మాటల్లో అసహనం, చికాకు కనిపిస్తోంది.

# వీసా ఇంటర్వ్యూలకు బ్రేక్

## - విద్యార్థులపై సోషల్ మీడియా వెట్టింగ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన విధానాలతో గందరగోళంలో ఉన్న విద్యార్థులకు ఇప్పుడు మరో దిగులు పట్టుకుంది. అదే సోషల్ మీడియా వెట్టింగ్..! విదేశీ విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాల తనిఖీపై అగ్రరాజ్యం మరింత దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా విద్యార్థి వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసింది.

**సోషల్ మీడియా వెట్టింగ్ అంటే..?**

వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయడమే 'సోషల్ మీడియా వెట్టింగ్'. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. దీనిపై ప్రస్తుతం అమెరికా సన్నాహాలు చేపట్టింది. అప్పటివరకు విద్యార్థులకు వీసా ఇంటర్వ్యూ అపాయింట్మెంట్లను నిలిపివేశారు. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. అయితే, ఉగ్రవాదులను నియంత్రించడం, యూదు వ్యతిరేకతను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఈ తనిఖీ చేయనున్నట్టు అగ్రరాజ్యం వెల్లడించింది. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని మరింత క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారివల్ల దేశ భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది.

గతంలో కొంతమంది విద్యార్థులు, ప్రొఫెసర్ల సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో బ్రౌన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.రాషా అలావీ ఫోన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ ఫొటోలను గుర్తించారు. అనంతరం ఆమె ఆన్‌లైన్ యాక్టివిటీని పరిశీలించి దేశ బహిష్కరణ వేటు వేశారు. గతేడాది అమెరికా విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో పాలస్తీనా మద్దతుదారుల ఆందోళనలు పెద్దఎత్తున జరిగిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ట్రంప్ సర్కారు విదేశీ విద్యార్థులపై కన్నెర్ర చేసింది. ఈ క్రమంలోనే పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇటీవల హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి విదేశీ విద్యార్థుల రికార్డులను కూడా కోరింది. తాజాగా వీసా ఇంటర్వ్యూల సమయంలోనే 'సోషల్ మీడియా వెట్టింగు'ను తీసుకురానుంది. దీనివల్ల విద్యార్థి వీసా ప్రాసెసింగ్‌పై పెను ప్రభావం పడటంతోపాటు అమెరికా యూనివర్సిటీలపై ఆర్థికంగానూ భారం పడనుంది. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫారిన్ స్టూడెంట్ అడ్వైజర్ నివేదిక ప్రకారం.. విదేశీ విద్యార్థుల నమోదుతో అమెరికా వర్సిటీలకు ఏటా 43.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరుతోంది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే బుక్ చేసుకొన్న విద్యార్థి వీసా ఇంటర్వ్యూలు ప్రణాళిక ప్రకారం కొనసాగనున్నాయి.

# చంపేసి.. ఇక్కడే పాతేయండి



బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనలతో నాటి ప్రధాని షేక్ హసీనా దేశం వీడిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఆమె భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈక్రమంలో బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రిబ్యునల్ ఆమెతోపాటు పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపై అరెస్టు వారెంట్లు జారీ చేసింది. తాజాగా ఈ కేసులో విచారణ సందర్భంగా చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ట్రిబ్యునల్‌కు కీలక విషయాలు వెల్లడించారు.

దేశంలో అల్లర్లు తీవ్రమవ్వడంతో.. గతేడాది ఆగస్టు 4న సైనికాధికారులు హసీనా నివాసానికి వెళ్లి ఆమెను రాజీనామా చేయాల్సిందిగా కోరినట్టు ఇస్లాం పేర్కొన్నారు. అయితే అప్పటి అధికార అవామీ లీగ్ పార్టీకి చెందిన పలువురు అగ్ర నాయకులు దీనిని వ్యతిరేకించినట్టు తెలిపారు. ప్రధాని పదవినుంచి వైదొలగాలని పార్లమెంట్ స్పీకర్ షిరిన్ షర్మిన్ చౌదరి సైతం ఆమెకు సూచించినట్టు చెప్పారు. అయినప్పటికీ దేశాన్ని వీడాలనే సూచనను హసీనా అంగీకరించలేదన్నారు. పారిపోవడం కంటే తనను అక్కడే కాల్చి చంపేయమని.. గణబంధన్‌లోనే పాతి పెట్టమని సైనికాధికారులను కోరినట్లు తెలిపారు. ఇష్టం లేకపోయినా.. అధికారుల ఒత్తిడి మేరకు తప్పని పరిస్థితుల్లో ఆమె దేశం వీడారని ట్రిబ్యునల్‌కు తెలిపారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న షేక్ హసీనా స్వదేశాన్ని వీడి భారత్‌కు చేరుకొన్నారు. మరోవైపు ఆమెపై 100కు పైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ ఆమెపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారతకు దౌత్య సందేశాలు పంపింది.

## టూరిస్ట్ ఫ్యామిలీ
# ఓటీటీ డేట్ ఫిక్స్

తమిళ సినిమా దగ్గర రీసెంట్‌గా వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం "టూరిస్ట్ ఫ్యామిలీ". చిన్న సినిమాగా వచ్చి భారీ హిట్‌గా నిలిచిన ఈ సినిమా అక్కడ మంచి లాభాలు అందించి దక్షిణాది సినిమా దగ్గర మంచి హాట్ టాపిక్‌గా మారింది. నటుడు శశికుమార్ ప్రధాన పాత్రలో దర్శకుడు అబిషన్ జీవింత్ తెరకెక్కించిన ఈ సినిమా థియేటర్లలో ఇంకా రాణిస్తున్నప్పటికీ.. అప్పుడే ఓటీటీ డేట్‌ని ఫిక్స్ చేసేసుకుంది. ఇక ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు జియో హాట్ స్టార్ సొంతం చేసుకోగా అందులో జూన్ 2నుంచి సినిమా అందుబాటులోకి వస్తుంది అని రివీల్ చేసేసారు. అయితే ఈ చిత్రం తమిళ్‌లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా స్ట్రీమింగ్ కావొచ్చని తెలుస్తోంది. మరి దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.



## బ్లో అప్



# రజనీని ఢీకొంటాడా?



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'కూలీ' చిత్రం ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ సినిమాను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేయగా ఆగస్టు 14న రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఇక ఈ సినిమా రిలీజ్ కాకముందే, రజనీ తన నెక్స్ట్ చిత్రం 'జైలర్ 2' చిత్ర షూటింగ్‌ను ప్రారంభించాడు. దర్శకుడు నెల్సన్ దిలీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ మూవీకి సంబంధించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ వార్త కోలీవుడ్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

ఈ సినిమాలో విలన్ పాత్ర కోసం టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జునను మేకర్స్ అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రజనీతో కలిసి 'కూలీ'లో నాగ్ నటించాడు. దీంతో జైలర్ 2 కోసం ఆయనను విలన్ పాత్ర కోసం మేకర్స్ సంప్రదిస్తున్నారట. అయితే, నాగ్ తన నిర్ణయాన్ని ఇంకా వెల్లడించలేదని తెలుస్తోంది. ఏదేమైనా నాగ్ తమిళ సూపర్ స్టార్ సినిమాలో విలన్‌గా నటిస్తాడనే వార్త తమిళ మీడియాల్లో తెగ చక్కర్లు కొడుతోంది.

## మనసు చెప్పేదే వింటా

ఎప్పుడూ తన మనసు చెప్పేదే వింటానంటోంది బాలీవుడ్ నటి దీపికా పదుకొణె. ఏ కార్యక్రమంలోనైనా సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచే ఆమె.. తాజాగా ఓ ఫ్యాషన్ షోలో హొయలొలికించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "జీవితంలో బ్యాలెన్స్ ఉండాలంటే నిజాయతీ ముఖ్యం. నేను దానికే ప్రాధాన్యతనిస్తాను. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడల్లా నా మనసు చెప్పేది వింటాను. ఆ తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను" అన్నారు. రెండు రోజులుగా దీపికా పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఒక స్టార్ డైరెక్టర్ చేసిన కామెంట్స్ ఆమెను ఉద్దేశించే అంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నిజాయతీ గురించి దీపికా చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా ఆ వివాదాన్ని ఉద్దేశించే అనుకుంటున్నారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్'లో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవగణ్, కరీనాకపూరాఖాన్, రణవీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.



## కమల్ వ్యాఖ్యలపై
# కన్నడ భాజపా గరం



కన్నడ భాషపై అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. తాజాగా కర్ణాటక భాజపా అధ్యక్షుడు విజయేంద్ర యడియూరప్ప స్పందిస్తూ నటుడి తీరుపై మండిపడ్డారు. ఒక భాషను గౌరవించడం కోసం మరో దానిని అగౌరవపరచకూడదన్నారు. "మాతృభాషను ప్రేమించడం మంచిదే. కానీ.. ఇతర భాషలను అవమానించడం సరైన పద్ధతి కాదు. భారతదేశంతో పాటు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కొన్ని శతాబ్దాలుగా కన్నడ భాష మనుగడలో ఉంది. ఈ విషయాన్ని కమల్‌లాంటి వ్యక్తులు గుర్తుంచుకోవాలి. దక్షిణాదిలో సోదరభావాన్ని పెంపొందించాల్సిన స్థానంలో ఉన్న ఆ నటుడు.. గత కొన్నేళ్లుగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ఇక్కడ ఎన్నో సినిమాల్లో నటించిన కమల్ ఇలా మాట్లాడటం దురదృష్టకరం. కన్నడిగుల ఆత్మగౌరవాన్ని ఆయన అవమానించారు. వెంటనే క్షమాపణలు చెప్పాలి" అంటూ ఎక్స్ వేదికగా ఆయన డిమాండ్ చేశారు. చెన్నైలో జరిగిన 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో శివరాజ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ కమల్ హాసన్ మాట్లాడారు. 'ఇక్కడ నాకు కుటుంబం ఉంది. అందుకే వచ్చాను. మీ భాష (కన్నడ) కూడా తమిళం నుంచే పుట్టింది' అని అన్నారు. దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక కమల్-మణిరత్నం కాంబినేషన్లో 'థగ్ లైఫ్' రూపొందింది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది రానుంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.



## ఆమె వొళ్లు..
# వెన్నెలపూతే

పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణల దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమైన సినిమా. జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా 'తార తార' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో నిధి తన అందాలతో ఆకట్టుకుంటున్నారు. శ్రీ హర్ష దీనికి లిరిక్స్ అందించగా లిప్సిక, ఆదిత్య ఆలపించారు. చూస్తుంటే -సీరియస్ స్టోరీకి ఈ సాంగ్ ఒకింత రిలాక్సేషన్ కావొచ్చు.

## గ్రాండ్ విజువల్స్‌తో
# మిరాయ్..

యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. నేడు దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'కలియుగంలో పుట్టిన ఏశక్తీ దీన్ని ఆపలేదు..' అన్న ఆసక్తికర డైలాగులతో టీజర్‌తో ఆసక్తి రేకెత్తించారు. ఇందులో మంచు మనోజ్ కీలకపాత్రలో కనిపించనున్నారు. విజువల్స్ భారీ స్థాయిలో ఉన్నాయి. సెప్టెంబర్ 5న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

